RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు     చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు     చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 94 పేజీలు: 08 గురువారం18సెప్టెంబర్ 2025



## యూరియా సరఫరాలో ముందుచూపు లేని కేంద్రం

ప్రజా గొంతుక డెస్క్ యూరియా సరఫరా విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సరైన ముందుచూపు లేదని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వం పై కీలక వ్యాఖ్యలు చేశారు.దేశంలో యూరియా ఉత్పత్తి తక్కువగా ఉందని, దానివల్ల యూరియా కోసం చైనా, జపాన్, జర్మనీ వంటి ఇతర దేశాలపై ఆధారపడాల్సి వస్తోందని ఆయన అన్నారు. దేశంలో కేవలం 30 శాతం మాత్రమే యూరియా ఉత్పత్తి అవుతుందని, మిగిలిన 70 శాతం ఇతర దేశాల నుంచి దిగుమతి అవుతుందని ఆయన వెల్లడించారు. ఈ ఏడాది రామగుండం, నాగార్జున వంటి ఎరువుల కర్మాగారాలు పనిచేయకపోవడంతో ఉత్పత్తి మరింత తగ్గిందని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

# మహిళల అభివృద్ధికి అండగా నిలుస్తాం

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళల పాత్ర మరువలేనిదని గుర్తుచేస్తూ, "మహిళల అభివృద్ధికి మేం అండగా నిలుస్తాం.కోటి మందిని కోటీశ్వరులుగా చేయడం మా లక్ష్యం" అని సీఎం రేవంత్ తెలిపారు. తెలంగాణను స్వేచ్ఛ, సమానత్వంలో రోల్ మోడల్గా తీర్చిదిద్దుతామని చెప్పారు.విద్య మాత్రమే భవిష్యత్తుకు దారి చూపే మార్గమని, అందుకే ప్రపంచ స్థాయి విద్యా అవకాశాల కోసం రాష్ట్ర ప్రభుత్వం భారీగా పెట్టుబడులు పెడుతోందన్నారు.యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణానికి అయ్యే ఖర్చును ఎఫ్ఆర్బీఎం నుంచి మినహాయించాలని కేంద్రాన్ని కోరారు. క్రీడల అభివృద్ధికీ అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్టు తెలిపారు.రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని, 48 గంటల్లోనే డబ్బులు రైతుల ఖాతాల్లో జమవుతున్నాయని సీఎం తెలిపారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో బిల్లు ఆమోదించి, ఇప్పుడు కేంద్రంపై ఒత్తిడి చేస్తున్నామని వెల్లడించారు.



## ఆర్టీసీలో 1,743 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ)లో 1,743 పోస్టుల భర్తీకి తెలంగాణ పోలీస్ నియామక మండలి నోటిఫికేషన్ విడుదల చేసిందివీటిలో వెయ్యి డ్రైవర్ పోస్టులు, 743 శ్రామిక్ పోస్టులు ఉన్నాయి. అక్టోబరు 8 నుంచి 28వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. డ్రైవర్ పోస్టులకు 22 నుంచి 35ఏండ్లు, శ్రామిక్ పోస్టులకు 18 నుంచి 30 ఏండ్ల వరకు వయోపరిమితిని నిర్ణయించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ కేటగిరి వారికి 5 ఏండ్లు, మాజీ సైనికోద్యోగులకు మూడేండ్లు వయో పరిమితి సడలింపు ఉంటుందని తెలంగాణ పోలీస్ నియామక మండలి తెలిపింది.

## హైదరాబాద్ ను హాలీవుడ్ స్థాయికి తీసుకెళ్తాం



ప్రజా గొంతుక డెస్క్ చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో హైదరాబాద్ ను హాలీవుడ్ స్థాయికి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న కార్మికులు తమ సమస్యలపై చర్చించుకుని ఏం కావాలో ప్రభుత్వానికి తెలియజేయాలని చెప్పారు

## చిన్నారులు, మహిళల ఆరోగ్యాభివృద్ధే లక్ష్యం



ప్రజా గొంతుక డెస్క్ చిన్నారులు, మహిళల ఆరోగ్యాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం పోషణ మాస మహోత్సవాన్ని నిర్వహిస్తోందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు.

## "ఖాన్" ముంబై మేయర్ కావద్దు..

ప్రజా గొంతుక డెస్క్ రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ముంబై నగర భద్రత కోసం ఒక "ఖాన్" నగర మేయర్ కాకూడదని ముస్లిం సమాజాన్ని ఉద్దేశించి బీజేపీ ముంబై చీఫ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, కేంద్రమంత్రి పియూష్ గోయల్ హాజరైన బీజేపీ విజయ్ సంకల్ప్ మేళావాలో అమీత్ సతం ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రతీ ముంబై పౌరుడి ఇంటి ముందు ఒక బంగ్లాదేశీయుడు ఉంటాడు. రేపు, ప్రతీ వార్డులో హరూన్ ఖాన్ ఎన్నిక కావచ్చు. ఖాన్ ముంబైకి మేయర్ కావచ్చు. అది జరగనివ్వొద్దు" అని ప్రజల్ని కోరారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం18 సెప్టెంబర్ 2025

## రాయికల్ పట్టణంలో విషాదం

### - గుండె పోటుతో యువకుడు మృతి



జగిత్యాల నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిది రాయికల్ జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో విషాదం చోటుచేసుకుంది. పట్టణానికి చెందిన యువకుడు కోరుట్ల గణేష్ ( 33 ) గుండెపోటుతోమృతిచెందాడు.బుధవారం ఉదయం ఇంట్లో ఉన్న సమయంలో గణేష్ అకస్మాత్తుగా కుప్పకూలగా, కుటుంబ సభ్యులు సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు ధృవీకరించారు. గణేష్ మృతితో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.



## శ్రీశేల క్షేత్రమును దర్శించుకున్న బుర్ర మురళి గౌడ్.

### జన్మదిన సందర్భంగా మిత్ర బృందంతో మల్లన్న దర్శనం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 17: మెదక్ జిల్లా. శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బుర్ర మురళి గౌడ్ జన్మదినం సందర్భంగా పెద్దపులి సతీష్, దినేష్ రెడ్డి, ఇసుగారి అరుణ్, వినయ్ గౌడ్ మిత్ర బృందంతో కలిసి శ్రీశైల మల్లన్న భ్రమరాంబ అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. అలాగే గ్రామ ప్రజలు,మండల ప్రజలు సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో పాడిపంటలతో, ఉండాలని మల్లన్న స్వామిని ప్రార్థించడం జరిగింది.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,సెప్టెంబర్ 17 : ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా శివంపేట్ ప్రాథమిక సహకార సంఘం వద్ద శివంపేట మండల ఫ్యాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీఈఓ మధు యాదవ్, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, డైరెక్టర్లు అంజిరెడ్డి, నర్సింలు, బిక్షపతి రెడ్డి, వీరస్వామి, రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## భారీ వర్షాలకు తెగిపోయిన రోడ్లను పునరుద్ధరణ





ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి. కరుణాకర్. సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట పిఆర్ రోడ్డు నుండి చుక్కాపూర్ మాచారెడ్డి పిడబ్ల్యుడి రోడ్డు వరకు గల బండ రామేశ్వరంపల్లి రోడ్డు మారమ్మత్తు పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇటీవల కురిసిన అధిక వర్షాల వలన తేగిపోయిన రోడ్లు మరమ్మత్తు అనంతరం త్వరగా పూర్తి చేయించి ప్రజల రవాణా కోసం ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందని అనిదులతో చేపట్టిన ఈ రోడ్డు మరమ్మత్తు పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయించవలసిందిగా పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించినారు. ఇట్టి కార్యక్రమములో ఇఇ పంచాయతీరాజ్ దుర్గాప్రసాద్, పాల్వంచ తహసిల్దార్ హిమబిందు, మండల అభివృద్ధి అధికారి కే.శ్రీనివాస్, డిప్యూటీ ఈఈ దోమకొండ స్వామి, ఏఈఈ లు సంజయ్, తేజస్విని పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు.




శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 17: మెదక్ జిల్లా. శివంపేట మండల వ్యాప్తంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కమలాద్రి, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మధ్య సాయి సౌమ్య, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో, మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద విద్యాశాఖ అధికారి బుచ్చా నాయక్ జాతర జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా శాఖ అధికారులు, ఉద్యోగులు, గ్రామస్తులు, రాజకీయ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 17: మెదక్ జిల్లా. శివంపేట మండలం, కొంతన్ పల్లి గ్రామంలో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి.ఈ యొక్క కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్, మరియు సీకేర్ యువసేన సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



వలిగొండ సెప్టెంబర్ 17 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండలంలోని గోపరాజు పల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలోబుధవారం ప్రజా పాలన దినోత్సవ వేడుకల సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి నవనీత జెండా ఎగర వేయడం జరిగింది అలాగే ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఉపాధ్యాయురాలు రేవతి ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమంలో .గ్రామపంచాయతీ కారోబార్ వనం జనార్ధన్ అంగన్వాడీ టీచర్ మన్నెమ్మ ఆశ వర్కర్ నీలం నీరజ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సలిగంజి బిక్షపతి సిపిఎం కార్యదర్శి ఎనుగుల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## పోషణ మాసం కార్యక్రమం...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 ( ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామం నందు మల్దకల్ మండల్ ప్రాజెక్టు పరిధిలోని పెద్దపల్లి గ్రామం లో పోషణ మాస కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ పోషణ కార్యక్రమంలో భాగంగా ప్రతి తల్లులకు పుట్టబోయే బిడ్డల కు ఆరోగ్య పరిరక్షణ ఉండాలన్న లక్ష్యంతో.. గర్భవతు లకు, బాలిం తలకు, కిశోర బాలికలకు, సమతు ల్య ఆహారాన్ని తీసుకోవాలని అవగా హన తో..ఆహారాన్ని ఎలా తీసుకోవాలని విషయం పైప్రతి ఒ క్కరికి చెప్పడం జరిగింది. మరియు ఆరోగ్య లక్ష్యం కార్యక్రమం పై వ్యాధి నిరోధక టీకాల గురించి డాక్టర్ నవీన్ కుమార్ వివరించడం జరిగింది అలాగే సూపర్వైజర్వసంతి,సుధారాణి,తెల్లమ్మ,డివో మోజస్,చిట్టమ్మ,తదితరులు ఈ ప్రోగ్రాం లో పాల్గొన్నారు.

## మార్షల్ ఆర్ట్స్ లో బంగారు పతకం గెలిచిన మన్విత్






ప్రజా గొంతుక న్యూస్/బాచుపల్లి/తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ రిపోర్టర్ పెల్లిమెల్లి సురేష్..నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోని క్రాంతి నగర్ కాలనీలో గల న్యూ ఏజ్ గ్లోబల్ స్కూల్ ఐదవ తరగతి విద్యార్థి కే.మన్విత్ ఇటీవల సెప్టెంబర్ 13, 14 తేదీల్లో గచ్చిబౌలిలో ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన మొదటి ఆసియా థాయికాండో షిప్ అండర్ 44 కేజీల విభాగంలో నేపాల్ కు చెందిన క్రీడాకారుడితో తలపడి సబ్ జూనియర్ విభాగంలో మన్విత్ బంగారు పథకం సాధించాడు.మార్షల్ ఆర్ట్ సాధన ద్వారా క్రమశిక్షణతో పాటు శారీరక ఆరోగ్య,మానసిక ప్రశాంతత శరీర దృఢత్వం,జ్ఞాపకశక్తి కలుగుతుందని న్యూ ఏజ్ గ్లోబల్ స్కూల్లో పిల్లలకు శిక్షణ ఇచ్చే మార్షల్ ఆర్ట్ కోచ్ బ్లాక్ బెల్ట్ అయిదవ డాన్ మరియు ఇంటర్నేషనల్ థైకాండో కోచ్ కె.పి హనుమంత్ తెలిపారు.తమ విద్యార్థి సాధించిన విజయం పట్ల న్యూ ఏజ్ గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి ఎన్. ఫణి కుమారి తో పాటు మన్విత్ తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.తమ విద్యార్థులు ఇలాంటి ఎన్నో బంగారు పతకాలు సాధించాలని స్కూలుకి మరియు దేశానికి మంచి పేరు తీసుకురావాలని స్కూల్ ప్రిన్సిపల్ తెలిపారు.

## మీ సమస్యలు వినడానికి అవసరమైతే నేనే వస్తా



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్నిరుద్యోగుల ఆహ్వానం మేరకు హైదరాబాదులోని గన్ పార్క్ లో నిరుద్యోగులతో కలిసి అమరవీరుల స్తూపానికి నివాళు లర్పించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.రాజ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరుద్యోగులు పోషించిన పాత్ర వెలకట్టలేనిది పదేళ్లలో నిరుద్యోగుల కలలు కల్లలుగానే మిగిలిపోయాయి. పదేళ్ల పాలనలో ఒక గ్రూప్ వన్ కూడా వేయలేకపోయారు. టిఆర్ఎస్ పాలన కుటుంబ పాలనగా కొనసాగి అవినీతిమయంగా మారి దోచుకుని అప్పులపాలు చేశారు.తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన ఏ ఒక్కరికి న్యాయం జరగలేదు తెలంగాణ యువత కేసీఆర్ని ఫామ్ హౌస్ కు పంపించడానికి పోషించిన పాత్ర అమోఘమైనది.

ప్రజా ప్రభుత్వం వచ్చాక 50 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం నిరుద్యోగులకు అండగా ఉంటా అధైర్య పడకండిచిన్నాభిన్నమైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దే ప్రయత్నం చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం ఇది ప్రజల ప్రభుత్వం సెప్టెంబర్ 17ను కూడా ప్రజా పాలన దినోత్సవం గా జరుపుకుంటున్నాం.మీ సమస్యలు వినడానికి అవసరమైతే సెంట్రల్ లైబ్రరీ కి, అశోక్ నగర్ చౌరస్తా కి, దిల్సుఖ్నగర్ కి వస్తా నిరసనలు నిర్బంధాలు ధర్నాలు అవసరం లేదు.ఇది కాంగ్రెస్ ప్రభుత్వం మీ సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా అని అన్నారు.

## కమ్యూనిస్టుల పోరాట ఫలితమే తెలంగాణను భారత్ లో విలీనం

వలిగొండ సెప్టెంబర్ 17 ప్రజా గొంతుక ప్రతినిధి కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే తెలంగాణను భారత్ లో విలీనం చేశారని సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు బుధవారం వలిగొండ మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ను ఘనంగా నిర్వహించారు వలిగొండలో నూతన ఆఫీస్ స్థలంలో జెండా ఆవిష్కరించిన నెల్లికంటి సత్యం మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటాలు నిజాం నవాబుకు వ్యతిరేకంగా పీడిత తాడిత వ్యవసాయ కూలీలు కార్మికుల అనేక మంది పోరాటంలో నైజాం వ్యతిరేకంగా పోరాటాలు చేయడం జరిగిందన్నారు బిజెపి ప్రభుత్వం స్వాతంత్ర పోరాటంలో గాని తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో గాని ఎక్కడ కూడా ఇసుమంత పోరాటంలో పాల్గొన దాఖలాలు కూడా లేని పార్టీ బిజెపి వాళ్లు మతానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో చరిత్రను వక్రీకరిస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి బోడ సుదర్శన్ వీరస్వామి సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్ ఎలగందుల అంజయ్య పోలేపాక యాదయ్య బాలగోని సత్యనారాయణ నరిగ యాదయ్య బొడిగె సుదర్శన్ సుద్దాల సాయికుమార్ సలిగంజి కృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 17 సెప్టెంబర్ 2025.మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం పరిధిలో గల, ఎం ఆర్ సి లోప్రజాపాలన సందర్భంగా జాతీయ పతాక ఆవిష్కరణ , ఎం ఆర్ సి ,కొత్తగూడ లో, ఎంఈఓ కొత్తగూడ



## అనుమతి లేని వెంచర్ల పై చర్యలు
## ఎంపీడీవో జలంధర్ రెడ్డి

వలిగొండ సెప్టెంబర్ 17 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ పట్టణంలోఅనుమతులు లేకుండా వెంచర్లు చేస్తుండడం పట్ల స్థానిక ఎంపీడీవో జలంధర్ రెడ్డి బుధవారం వెంచర్ల దగ్గరికి వెళ్లి వెంచర్ దారులను పిలిపించి మాట్లాడారు అనుమతులు లేకుండా వెంచర్లు చేయవద్దని ప్లాట్లు చేయవద్దని అనుమతులు లేకుండా ప్లాట్లు చేస్తే.చర్యలు తప్పవని అన్నారు

## ప్రజా పాలనలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



ప్రజా గొంతుక పెబ్బేరు: పెబ్బేరు మండలం తోమాల పల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ప్రభుత్వ పాఠశాలలో జెండా ఎగురవేయడం జరిగింది. జెండా ఎగరేసే కార్యక్రమంలో సెక్రెటరీ వీరేశ్ సార్, ప్రభుత్వ పాఠశాల హెచ్. ఎం కీర్తి మేడం ఉపాధ్యాయులు భాస్కర్ సార్, ఫీల్డ్ అసిస్టెంట్ గంగాధర్, తోమాలపల్లి కాంగ్రెస్ నాయకులు, గ్రామ అధ్యక్షులు గుడిసె శ్రీనివాసులు, సీనియర్ లీడర్ చంటి నాయుడు, బక్కన్న, ఉమేష్ గౌడ్, పజ్జు, దులేందర్ యాదవ్, శివ, శివుడు, గ్రామంలోని ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భగవాన్ విశ్వకర్మ జయంతి మహోత్సవాలు




నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:17నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూర్ మండల కేంద్రంలో శ్రీ భగవాన్ విశ్వకర్మ జయంతి మహోత్సవములు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది.గణపతి పూజ మొదలుకొని విశ్వకర్మ భగవానునికి పూజా కార్యక్రమం అనంతరం విశ్వనాధుల బ్రహ్మాచారి చేతుల మీదుగా విశ్వకర్మ జెండా ఆవిష్కరణ నిర్వహించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాణి రమేష్ చారి మాట్లాడుతూ విశ్వకర్మ భగవానుడు శివునికి కైలాసగిరి బ్రహ్మకు బ్రహ్మ లోకం విష్ణుకు విష్ణుచక్రం తయారుచేసి ఇచ్చినటువంటి మహనీయుడు మనిషి మనుగడకు కావలసిన పనిముట్లు తయారీ చేసి ఇచ్చినటువంటి భగవాన్ విశ్వకర్మ అని మాట్లాడడం జరిగినది ఈ కార్యక్రమంలో తుడిమెల్ల రాములు కాలే వసంతరావు కన్నె కంటి లింగ చారి అనుముల నరసింహ చారి, కొండోజు కృష్ణమాచారి,జిల్లెపల్లి శంకర్ చారి తొడిమెల్ల నాగ చారి అన్న భీమిని ప్రభాకర్ చారి, రాఘవాచారి, కొండోజు లక్ష్మణాచారి, ముజ్జ అనిల్ కుమార్, గాయక వాడ లక్ష్మీనారాయ తిరుపతా చారి ఉన్నం సీతారాములువిశ్వనాధుల వెంకటేశ్వర్లు నరసింహ చారి జిల్లెపల్లి కోటి శ్రీపాద రమణ తదితరులు పాల్గొన్నారు

## కట్ర్యాల గ్రామంలో తెలంగాణ విమోచన ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించడం జరిగింది.



ప్రజా గొంతుక వర్ధన్నపేట ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా చెంగల.రాజు హాజరై జెండా ఆవిష్కరించి, మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని గత 77 సంవత్సరాలుగా జాతీయవాద సంస్థలైన అఖిల భారత విద్యార్థి పరిషత్, భారతీయ జనతా పార్టీ, బజరంగ్ దళ్, ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17న పురస్కరించుకొని జాతీయ జెండా ఎగరవేయడం జరుగుతుందన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో భారత సైన్యం ఆపరేషన్ పోలో నిర్వహించి. తెలంగాణ ప్రాంతాన్ని నిజాం, రజాకారుల నుంచి విముక్తి కల్పించి భారత యూనియన్ లో విలీనం చేయడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రాంత విమోచనం కోసం సామాన్య ప్రజలనుంచి రైతులు మహిళలు అనేక సామాజిక సంస్థలు ఆర్య సమాజ్ కావచ్చు. ఆంధ్ర మహాసభ కావచ్చు ప్రజలలో చైతన్యం నింపుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా చైతన్యం కలిగించే ప్రయత్నం చేశారు. ఏ దేశ చరిత్రలో కని విని ఎరగని హత్యాచారాలు ఈ తెలంగాణ ప్రజల పైన నిజాం ప్రభుత్వం, రజాకార్ సైన్యం, రాక్షసులు లాగా దోపిడీలు అత్యాచారాలు చేశాన్నారు. తెలంగాణ తల్లి బానిసత్వం నుంచి విడిపించడం కోసం తెలంగాణ ప్రజలు తమ రక్తాన్ని ధార పోశారు. వరంగల్ లో బత్తిని.మొగిలయ్య గౌడ్ కావచ్చు, పాలకుర్తిలో చాకలి ఐలమ్మ కావచ్చు, పాలకుర్తిలో ఐదుగురు బ్రాహ్మణులను సజీవన్ దహనం చేసిన చరిత్ర కావచ్చు, బైరాన్ పల్లిలో 100 మంది బలిదానం కావచ్చు, నిర్మల్ లో వెయ్యి మంది ఉరికాంబలపై వేలాడిన చరిత్ర కావచ్చు, దొడ్డి కుమరయ్య బలిదానం కావచ్చు. ఇవన్నీ మచ్చుకు కొన్ని ఉదాహరణలు మాత్రమే. తెలంగాణ పల్లె పల్లెలో ఉన్న బురుజులను( గ్రామ నడి ఒడ్డులో ఉన్న ఎత్తైన కట్టడం) అడిగితే తెలంగాణ తెలంగాణ ప్రజల త్యాగాల, బలిదానాల చరిత్రను కళ్ళకు కట్టినట్టు చెబుతాయి. కానీ నేటికి 77 సంవత్సరాలు పూర్తవుతున్నా కూడా తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా జరుపకపోవడం తెలంగాణ ప్రజల త్యాగాలను విస్మరించడమే అవుతుందన్నారు. మహారాష్ట్రలోని ఐదు జిల్లాలలో కర్ణాటకలోని నాలుగు జిల్లాలలో ఈ ఉత్సవాలను అధికారికంగా జరుపుతుంటే తెలంగాణ నడిగడ్డలో మాత్రము ఈ ఉత్సవాలను పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడం తెలంగాణ చరిత్రను వక్రీకరించడమే అవుతుందన్నారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ కానీ నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు కానీ తెలంగాణ విమోచన దినం అధికారికంగా జరపకపోవడం లో ఉన్న మతలాబు ఏంటి? కేవలము ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఒక మతానికి కొమ్ముకాస్తూ మెజారిటీ ప్రజల యొక్క మనోభావాలను దెబ్బతీస్తున్నాయి. అనడానికి నిదర్శనం ఇది. ఇప్పటికైనా అధికారం లో ప్రభుత్వాలు తప్పనిసరిగా తెలంగాణ విమోచన ఉత్సవాలని అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎలాగూ అధికారికంగా ఉత్సవాలు నిర్వహించడానికి నోచుకోలేకపోయాము. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో అయినా అధికారికంగా ఉత్సవాలు నిర్వహిస్తారని తెలంగాణ ప్రజలందరూ భావించారు, కానీ ఈ ప్రభుత్వాలు కూడా ఈ విమోచన చరిత్రను వక్రీకరించి నిజమైన చరిత్రను దాచిపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. కమ్యూనిస్టులు దీన్ని విద్రోహ దినంగా మిగతా, రాజకీయ పార్టీలు సుపరిపాలన దినోత్సవం గా, విలీన దినోత్సవంగా చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలు చేస్తే తెలంగాణ సమాజం మిమ్మల్ని క్షమించదని, తెలంగాణ ప్రజల పోరాటంతోనే ప్రాణ త్యాగాలతోనే తెలంగాణ ప్రాంతానికి విమోచనం లభించింది కాబట్టి ఇది ముమ్మాటికి తెలంగాణ విమోచన దినమే అవుతుంది తప్ప ఇంకా ఏ ఇతర దినోత్సవము కాదు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయంసేమ్ సంఘ స్వయంసేవకులు, చెంగల చిరంజీవి, శెట్టిరాజు, గోరుకంటి.ప్రశాంత్, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కార్యకర్తలు శ్రీకాంత్, వినయ్, ప్రశాంత్, మనోజ్, రాఘవ, భారతీయ జనతా పార్టీ నాయకులు, జడ.సతీష్. ఇటికాల.ప్రశాంత్, కాసు.సాంబరాజు, వడ్డే.దేవేందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాల ఫలం తెలంగాణ విమోచన దినోత్సవం.



మేడిపల్లి మండలంప్రజా గొంతుక ప్రతినిధి,ఈరోజు తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా దేవేందర్ నగర్ ఫేస్ 2కాలనీ మాజీ ప్రధాన కార్యదర్శి ,మాజీ గౌరవ అధ్యక్షులు ,విద్యావేత్త ,జేఏసీ సీనియర్ సభ్యులు కొండ శ్రీనివాస్ ఉపన్యసిస్తూ రెండు శతాబ్దాల నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడుతూ ..భూమికోసం భుక్తి కోసం పీడిత ప్రజల విముక్తి కోసం చేసిన పోరాటం తెలంగాణ విమోచన పోరాటం. తెలంగాణ విమోచన ఉద్యమ చివరి దశలో 1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వతంత్రం వచ్చింది.. నిజం ఉస్మాన్ అలీ ఖాన్ తన మొండి వైఖరితో హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్లో విలీనం చేయకుండా స్వతంత్ర రాజ్యాంగ పరిపాలన కొనసాగించారు.. నాటి నిజాం పాలనలో మగ్గుతున్న తెలంగాణ ప్రజలు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో వివిధ రకాలుగా వివక్షతకు గురవుతున్న ప్రజలు తిరుగుబాటు చేశారు..నిజాం పాలనలో దేశ్ముకులు జాకీర్దారులు మరియు భూస్వాములు దొరలు పేద ప్రజలను వెట్టి చాకిరి అణిచివేతలకు హత్యలు అత్యాచారాలకు వ్యతిరేకంగా ప్రజలు నిరసిస్తూ విప్లవ పోరాటంలో అనేకమంది పాల్గొన్నారు...దీని ప్రకారం సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆదేశాల మేరకు సైన్యం ఆధ్వర్యంలో ఆపరేషన్ పోలో అనే పేరు పెట్టి పోలీసు యాక్షన్ ద్వారా హైదరాబాద్ సంస్థానాన్ని ముట్టడించడంతో తప్పని పరిస్థితులలో నిజాం ఉస్మాన్ అలీ ఖాన్ నాటి హోమ్ మినిస్టర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ ముందు లొంగిపోయి హైదరాబాద్ సంస్థనాన్ని భారత యూనియన్ లో విలీనం చేస్తున్నట్టు ప్రకటించారు..నాటి నుండి 1948 సెప్టెంబర్ 17న విమోచన దినోత్సవం లేదా విలీన దినోత్సవం గా జరుపుకుంటున్నాం.. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయులకు ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను మరువలేనిది. వారి సేవలు వెలకట్టలేనిది..మనం భవిష్యత్ తరాలు వారు చేసిన సేవలను త్యాగాలను గుర్తు చేసుకుంటూ తెలంగాణ విమోచన ఫలాలు అందరికీ సమానంగా అంది. ప్రతి ఒక్కరు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా విద్య ఉద్యోగాలలో సమానంగా అభివృద్ధి సాధించినప్పుడు నిజమైన తెలంగాణ స్వాతంత్ర సమరయోధుల ఆకాంక్ష నెరవేరినట్టు అవుతుంది...



## శాస్త్రీయ దృక్పథం సమాజ అభివృద్ధికి మూలస్తంభం

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో, జన విజ్ఞాన వేదిక హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శాస్త్రీయ దృక్పథం ప్రస్తుత సమాజ అవసరం అనే అంశంపై వైజ్ఞానిక సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారి మాధవి అధ్యక్షత వహించారు. ప్రధాన వక్తగా పాల్గొన్న జన విజ్ఞాన వేదిక రాష్ట్ర పర్యావరణ విభాగం కన్వీనర్ ధర్మ ప్రకాష్ మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథం గల ప్రతి వ్యక్తి సమాజ అభివృద్ధికి తోడ్పడతారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే పరిశోధనాత్మక ఆలోచన, నిర్ధారణాత్మక సంకల్పం పెంపొందించుకోవాలి. పాఠశాలల్లో పాఠ్యాంశాలతో పాటు సహా పాఠ్య కార్యక్రమాలు కూడా నిజజీవన సమస్యల పరిష్కారానికి తోడ్పడేలా ఉండాలి అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ విభాగం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు...



## ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎమ్మెల్యే నాగరాజు

ప్రభుత్వ పథకాలను ప్రతి పౌరుడికి చేరేలా కృషి చేయడం నా ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేసిన ఎమ్మెల్యే ప్రజా గొంతుక వర్ధన్నపేట

ఎందరో మహనీయుల త్యాగఫలం రాచరికపు పాలన నుంచి విముక్తి పొంది భారత యూనియన్‌లో విలీనమైన తెలంగాణ సెప్టెంబర్ 17శుభదినం రోజున జరుపుకుంటున్న ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ వర్ధన్నపేట టౌన్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు జాతీయ జెండాను ఆవిష్కరించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తొలుత మహిళలు కోలాటాల, నృత్యాల నడుమ ఎమ్మెల్యే నాగరాజు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:-..నా తెలంగాణ -కోటి రతనాల వీణ 1948 సెప్టెంబర్ 17న రాచరిక పాలన ముగిసి, తెలంగాణలో ప్రజాస్వామిక యుగానికి నాంది పలికిన ఆ మహత్తర దినోత్సవాన్ని స్మరించుకుంటూప్రజలే పాలకులు అన్న నమ్మకాన్ని నాటిన ఈ చారిత్రక రోజున తెలంగాణ ప్రజలందరికీ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు ప్రజాస్వామ్యంలో ప్రజలు కేంద్రబిందువు అని గుర్తుచేయాలి. ప్రభుత్వ నిర్ణయాలు పథకాలు ప్రజల కోసం ప్రజలతో కలిసి ఉండాలని చెప్పాలి ప్రజలకు అందించే సేవల్లో అవినీతి రహితమైన పాలనను కొనసాగించే కట్టుబాటు.ప్రతి రూపాయి ప్రజలకు చేరేలా కృషి చేస్తున్నామని నమ్మకం కలిగించాలన్నారు

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

గురువారం18 సెప్టెంబర్ 2025

## వల్లంపట్ల పాఠశాల లో ఘనంగా

ప్రజా పాలన దినోత్సవం మద్దూరు మండలం ప్రజా గొంతుక ప్రతినిధి,



ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా వలంపట్ల పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఫాతిమారాణి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఇంకా ఈ కార్యక్రమంలో తోటి ఉపాధ్యాయులు కొండ శ్రీధర్, శ్రీలత, రమాదేవి ,రజిత పాల్గొనడం జరిగినది. అనంతరం హైదరాబాద్ సంస్థానం నుండి తెలంగాణ ఏర్పాటు వరకు వివరిస్తూ విద్యార్థులకు ప్రజాస్వామ్య విలువలను వివరిస్తూ స్ఫూర్తిదాయకమైన సందేశం అందించారు.విద్యార్థులు భవిష్యత్తులో బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దుకోవాలని ఆకాంక్షించారు.విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించి, పాఠశాల ఆవరణ దేశభక్తి నినాదాలతో మార్మోగింది.

## శాసన మండల చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన వాకిటి అనంతరెడ్డి

వలిగొండ ప్రజా గొంతుక



ప్రజా పాలన దినోత్సవ వేడుకలో భాగంగా బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా పాలన వేడుకలకు ముఖ్యఅతిథిగా వచ్చిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమం అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి గుత్తా సుఖేందర్ రెడ్డిని.కలసి సన్మానం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు

## పోరాట చరిత్రను వక్రీకరించే శక్తుల కుట్రలను తిప్పికొట్టాలి




సత్తుపల్లి సెప్టెంబర్ 17, ప్రజా గొంతుక న్యూస్ :రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించే శక్తుల కుట్రలను తిప్పికొట్టాలి. స్థానిక సిపిఎం సత్తుపల్లి పట్టణ. కమిటీ ఆధ్వర్యంలో పాత సెంటర్లో తెలంగాణ రైతన్న సాయుధ పోరాట వారోత్సవాలను ముగింపు సందర్భంగా నిర్వహించిన సభ రావుల రాజబాబు అధ్యక్షతన జరిగినది సందర్భంగావీరతెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించే శక్తుల కుట్రలను తిప్పికొట్టాలని సీపీఐ(ఎం) సీఎం జిల్లా కమిటీ సభ్యుడు మోరంపూడి పాండురంగారావు మాట్లాడుతూ, వీరతెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం. ప్రాముఖ్యతపై ప్రసంగించారు.ఈ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులను అవమానపర్చేలా వ్యవహరించే బీజేపీ మతోన్మాద శక్తుల కుట్రలను ఎండగట్టాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు. భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుల వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని ప్రజా ఉద్యమ కార్యాచరణతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో రావుల రాజబాబు, రైతు సంఘం నాయకులు సిపిఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు, రైతు సంఘం జిల్లా నాయకులు శ్రీహరి, సైదా, కోటయ్య, బలగాని శ్రీను, చప్పిడి భాస్కర్ రాము నల్లగట్ల వెంకటేశ్వరావు జిలాని రామకృష్ణ వెంకన్న శివ శ్రీనివాసరావు బడే మియా నభి మీరాజ్ లక్ష్మణ్ మరియు తదితరులు పాల్గొన్నారు

## మర్రిగూడ మండల కేంద్రంలో ఎమ్మార్వో జక్కర్తి శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ: నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ మర్రిగూడ మండల కేంద్రంలోని మర్రిగూడ మండల తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాస్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. మర్రిగూడ మండల తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాస్ జండా ఆవిష్కరించి తెలంగాణ విముక్తి కోసం పోరాడే వారికి స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి ఎంపీడీవో మున్నయ్య , మర్రిగూడ మండలఎస్సై మునగాల కృష్ణారెడ్డి ,ఎంఈఓ శ్రీనివాస్, శంకర్ నాయక్ పలు అధికారులు పాల్గొన్నారు.



# ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పుట్టిన రోజు సందర్బంగా పలు సేవా కార్యక్రమాలు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపాలిటీ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవం సందర్భంగా చౌటుప్పల్ మున్సిపాలిటీలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ప్రభుత్వ దవాఖానాలో రోగులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. భారతదేశానికి 15/8/1947 స్వాతంత్రం వస్తే తెలంగాణ లో నిజాం నిరంకుశ పాలన మరియు రజాకార్ల ఆగడాలకు హద్దు అదుపు లేకుండా ఉన్న సమయంలో ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో తెలంగాణకు 17/9/1948 సంవత్సరంలో నిజాం నవాబు నుండి తెలంగాణకు విముక్తి కలిగింది ఆరోజు నిజంగా తెలంగాణకు పర్వదినం తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని చౌటుప్పల మున్సిపాలిటీ లో త్రివర్ణ పతాకం ఎగురవేయడం జరిగింది.అప్పటి రజాకార్ల దురగాతాలను కళ్లారా చూసిన స్వాతంత్ర సమరయోధులు అయినటువంటి బొడ్డు నరసింహారెడ్డి(96 సంవత్సరాలు) గారిని, మరియు గర్దాసు శ్రీరాములు (95 సంవత్సరాలు) చౌటుప్పల గారిని మున్సిపల్ సీనియర్ నాయకులు ముత్యాల భూపాల్ రెడ్డి చొరవతో సన్మానించడం జరిగింది.అదేవిధంగా బీజేవైఎం చౌటుప్పల ఏర్పాటు చేసిన మహా రక్తదాన శిబిరంలో చౌటుప్పల మున్సిపల్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. మున్సిపల్ పరిధిలోగల అమ్మానాన్న అనాదుల ఆశ్రమంలో మున్సిపల్ సీనియర్ నాయకులు కాసుల వెంకటేశం గౌడ్ సరస్వతి దంపతులచే సుమారు 600 మంది అనాధలకు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది.విశ్వకర్మ జయంతి కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు పాల్గొనడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గాచిడ్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రమణగోని శంకరయ్య సీనియర్ నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి సేవా పక్వాడ్ – 2025 కన్వీనర్ ఆలే చిరంజీవి లింగోజిగూడెం మాజీ సర్పంచ్ రమణగోని దీపిక బీజేవైఎం జిల్లా జనరల్ సెక్రటరీ దిండు భాస్కర్ ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు కట్ట కృష్ణ కంచర్ల గోవర్ధన్ రెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్ ఊడుగు వెంకటేశం గౌడ్ బత్తుల జనార్ధన్ గౌడ్ కడారి ఐలయ్య యాదవ్ ఊదరి రంగయ్య తడక సురేఖ చికూరి వెంకటేశం కడవేరు పాండు కొండాపురం దుర్గయ్య గోశిక పురుషోత్తం మున్సిపల్ జనరల్ సెక్రెటరీలు బుద్ద సురేష్ తోకల సాయికుమార్ బీజేవైఎం మున్సిపల్ కన్వీనర్ వరగంటి భాను ప్రకాష్ గౌడ్ మున్సిపల్ ఉపాధ్యక్షులు గుండెబోయిన వేణు యాదవ్ రమాకాంత్ పర్నే శేఖర్ రెడ్డి ఎ.మల్లేశం బంగారు రమేష్ రాజశేఖర్ గౌడ్ కె.వెంకట్ రెడ్డి బూత్ అధ్యక్షులు ఇటికాల దామోదర్ రెడ్డి కద్దాల శ్రీను బోల్లెమోని శ్రీశైలం సిలువేరు సురేష్ కనకాచారి బి లింగస్వామి బి గణేష్ రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు



## టైలర్ ల సంక్షేమానికి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి:

సత్తుపల్లి సెప్టెంబర్ 17, ప్రజా గొంతుక న్యూస్ : సత్తుపల్లి నియోజకవర్గం లో మండలానికి చెందిన, టైలర్ ల సంక్షేమానికి ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు తక్షణమే ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్ కోరారు.బుదవారం వేంసూరు మండల పరిధిలోని కందుకూరు గ్రామంలో జరిగిన టైలర్ ల సమావేశంలో పాల్గొన్న మల్లూరు మాట్లాడుతూ నేడు కార్పోరేట్ రెడీమేడ్ దుస్తుల సంస్థలను పాలకులు ప్రోత్సహిస్తూ దర్జీలకు ద్రోహం చేస్తున్నాయని వృత్తి రక్షణకు పోరాటాలు చేయాలని, నాక్ ద్వారా శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసి కుట్టుమిషనులు ఉచితంగా పంపిణీ చేయాలని ప్రభుత్వాన్నికోరారు. ఈసమావేశంలో:ఇబ్రహీం,సత్యనారాయణ,రాజా,అనిత,అంజలి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకలు



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:17నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా పురపాలక సంఘం కార్యాలయ ఆవరణలో నేడు (17-09-2025) జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు “తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం”ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎం. రామదుర్గా రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

తరువాత “స్వచ్ఛతా హి సేవ” థీమ్‌తో స్వచ్ఛత ప్రతిజ్ఞ నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజా పాలన దినోత్సవం రాష్ట్ర ప్రభుత్వ పిలుపు మేరకు ప్రతి పౌరుడికి పారదర్శకంగా, సమయపాలనతో ప్రజల సమస్యలను పరిష్కరించే విధానాన్ని బలోపేతం చేయడమే లక్ష్యమని తెలిపారు.కార్యక్రమంలో ,మాజీ కౌన్సిలర్లు, పుర ప్రముఖులు ఇతర శాఖాధికారులు, స్థానిక నాయకులు, మున్సిపల్ వార్డు అధికారులు, మెప్మా టిఎంసి, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది, పట్టణ ప్రజలు విశేషంగా పాల్గొన్నారు.

## పేదోడి ఆరోగ్య ఆర్థిక సమస్యలకు భరోసా

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత నీలం మధు ముదిరాజ్



ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 17పేదోడికి సీఎం సహాయనిధి సీఎంర్ఫ్ ఆరోగ్య ఆర్థిక భరోసా కల్పిస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు బుధవారం చిట్కుల్ ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో పటాన్ చెరు నియోజకవర్గానికి చెందిన పలువురు లబ్ధిదారులు ఇస్నాపూర్ మున్సిపాలిటీ తిప్పగుడిసే సుజాత 60,000కరణం మంజుల 60,000తిప్పగుడిసే నవీన్30,000 చిట్కుల్ పరిధిలోని మన్నె వెంకటేష్ 60,000బొల్లారం మున్సిపాలిటీ రెడ్డి లక్ష్మణ్ రావు 60,000 గుమ్మడిదల మున్సిపాలిటీ తుడుం రాజమ్మ 55,000 మొత్తం 3,25,000విలువగల సీఎంర్ఫ్ చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు సీఎంర్ఫ్ ఆర్థిక భరోసా కల్పిస్తుంది అని ఈ పథకం కోసం కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుంది అన్నారు ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు మరియు వారి కుటుంబీకులు ఇస్నాపూర్ మాజీ సర్పంచ్ ఎంపీటీసీ గడ్డం శ్రీశైలం బొల్లారం మాజీ కౌన్సిలర్ సుజాతమహేందర్ రెడ్డి దానయ్య ముత్తంగి అశోక్ తుడుం శ్రీనివాస్ గారెల మల్లేష్ మన్నె రఘు భిక్షపతి రెడ్డి గోపాల్ గారెల శ్రీనివాస్ దశరథ్ అనిల్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రధాని జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరాలు



ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 17రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సేవ పక్వాడ్ కార్యక్రమం లో భాగంగా భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ 75 వ జన్మదినం సందర్భంగా నారాయణఖేడ్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం కార్యక్రమం లో పాల్గొన్న బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీ బిబి పాటిల్ మాజీ ఎమ్మెల్యే విజయ్ పాల్ రెడ్డి రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప రాష్ట్ర నాయకులు అశోక్ సేవ పక్వాడ్ జిల్లా కన్వినర్ వెంకట నర్సింహా రెడ్డి సీనియర్ నాయకులు అనంత్ రావు కులకర్ణి జిల్లా ఉపాధ్యక్షులు పత్రి రామకృష్ణ జిల్లా కార్యదర్శి శంషాబాద్ రాజు కార్యదర్శి అరుణ్ రాజు బీజేవైఎం అధ్యక్షులు ప్రవీణ్ యాదవ్ మండల అధ్యక్షులు దశరత్ వివిధ మండలాల అధ్యక్షులు రాజశేఖర్ శంకర్ రావు రాజశేఖర్ గౌడ్ జ్ఞానేశ్వర్ సుగుణాకర్ విట్టల్ సాయి నాగేందర్ ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే మేడిపల్లి

# సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం

ప్రజా గొంతుక / మల్యాల సెప్టెంబర్ 17

మల్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి మరియు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు.. నియోజకవర్గంలోని అర్నకొండ గ్రామం నుంచి మల్యాల క్రాస్ రోడ్ వరకు సింగల్ రోడ్డు 35 కిలోమీటర్లు కలదు.దీనిని డబుల్ రోడ్డు గా విస్తరించడానికి 50 కోట్ల రూపాయలు మంజూరు చేసినందుకు గాను ఈ కార్యక్రమం నిర్వహించి ధన్యవాదాలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లీశ్వరి శ్రీనివాస్ గౌడ్ , దారం ఆదిరెడ్డి, వెలుమ లక్ష్మారెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి, తొట్ల చంద్రశేఖర్ మ్యక లక్ష్మణ్, ఆగంతపు వంశీధర్, వీరబత్తిని ప్రసాద్, దిండు ప్రవీణ్, ఎండి ఇమామ్, ముత్యాల నరసింహారెడ్డి, నాగులపేట సంజీవ్ , మిలిటరీ శ్రీనివాస్ , కటుకూరి తిరుపతి, పొన్నం మల్లేశం, చెట్టుపల్లి నరేష్ , జంగిలి హనుమంతు, తీపి రెడ్డి కిషన్ రెడ్డి, గుర్రం వెంకన్న , షేక్ హుస్సేన్, నక్క అనిల్ , బండి రవి, బాలే శ్రీనివాస్, నల్లపు మల్లేశం, నరసయ్య. ముప్పారపు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# మాతా శిశు మరణాల అరికట్టేందుకు కృషి చేయాలి.

–జిల్లా సంక్షేమ అధికారి కేవీ కృష్ణవేణీ నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్:ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ :17



జిల్లాలో మాతా శిశు మరణాలను అరికట్టేందుకు ప్రతి అంగన్వాడీ కార్యకర్త కృషీ చేయాలని జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారికేవీ కృష్ణవేణీ అన్నారు. నల్లగొండ ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషన్ బీ –పడాయి బీ కార్యక్రమంపై అంగన్వాడీ టీచర్లకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో బుధవారం టీఎన్జీఎస్ భవన్లో ముగిసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు తమ సర్వేలో ఉండే మహిళలపై ప్రత్యేక దృషి పెట్టాలన్నారు. తమ సర్వేలో గర్భిణీలను త్వరగా రిజిస్ట్రేషన్ చేసి వారికి పౌష్టికాహారం అందించాలన్నారు. గర్భం దాల్సిన నాటి నుండి ప్రసూతి అయి పిల్లలు స్కూల్కు వెళ్లేంత వరకు వారికి నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. గర్భిణిగా ఉన్నప్పుడు వారి ఆరోగ్యం, పిల్లలు వచ్చాక పిల్లల ఆరోగ్యం వారు వయస్సుకు తగిన బరువు, ఎత్తు పెరుగుతున్నారా లేదా ప్రత్యేకంగా గుర్తించాలన్నారు. చిన్నారులకు ఆహారంతోపాటు విద్యను కూడా అందించాలని సూచించారు. చదువు పట్ల అక్షరాలను గుర్తించేలా ప్రీస్కూల్ కార్యక్రమాలు చేయించాలన్నారు. చిన్నారులకు శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధికి ప్రీస్కూల్ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహిస్తు వెనకబడిన పిల్లలపై ప్రత్యేకంగా శ్రద్ధ చూపించాలన్నారు. ప్రతి బిడ్డ సమగ్రంగా ఎదగాలంటే టీచర్లుగా మీవంతు కృషి అవసరమని వివరించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ తూముల నిర్మల సూపర్వైజర్లు పార్వతి, జయమ్మ, మల్లేశ్వరి, లక్ష్మమ్మ, మంజుల, శ్రీలత, పద్మ, సరస్వతి, ప్రణీత, వినోదకుమారి, స్వరూప పోషణ్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ సతీష్ అంగన్వాడీ కేంద్రాల టీచర్లు పాల్గొన్నారు.

# హైదరాబాద్ సంస్థానం నుండి తెలంగాణ ప్రస్థానం

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి



గతంలో హైదరాబాద్ సంస్థానంలో 8 తెలుగు జిల్లాలు, మూడు కన్నడ జిల్లాలు, ఐదు మరాఠి జిల్లాల కలిపి హైదరాబాద్ సంస్థానం ఏర్పడినది. ఈ హైదరాబాద్ నాడు సంస్థానంలో కోటి 80 లక్షల జనాభా ఉంటే అందులో మన తెలుగువారు 50% కావడం విశేషం. ఇంకా 25 శాతం మరాటి 12% ఉర్దూ 11% శాతం, కన్నడ ఇలా అనేక ఇతర భాషల వాళ్ళు కలిపి హైదరాబాద్ సంస్థానంలో ఉండేవారు.ఆరోజుల్లోనే ప్రపంచంలోని అత్యధిక ధనవంతులలో నిజాం ఒక ధనవంతులుగా ఉండేవారని చరిత్ర చెబుతుంది. 1948 సెప్టెంబర్ 17 ఆపరేషన్ పోలో తో హైదరాబాద్ సంస్థానం భారత్ లో విలీనమైంది .ఆ తర్వాత తెలంగాణ ప్రస్తావన మొదలైంది .ఈ చరిత్రత్మక రోజును ఒక్కొక్క పార్టీ ఒక్కొక్క పేరుతో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నది. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం జాతీయ సమైక్యత దినోత్సవం గా నిర్వహించడం జరిగినది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవం గా నిర్వహించడం జరుగుతున్నది భారతీయ జనతా పార్టీ నేతత్వంలో కేంద్ర ప్రభుత్వం గత ఐదేళ్లుగా తెలంగాణ విమోచన దినోత్సవం గా నిర్వహించడం జరుగుతున్నది. ఇలా ఒక్కొక్క పార్టీ ఒక్కొక్క పేరుతో కార్యక్రమాలను నిర్వహించుకున్నప్పటికీ అన్ని కార్యక్రమాల ముఖ్య ఉద్దేశం ఏంటంటే అమరులైన వారిని స్మరించుకోవడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం.



# భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా...

–డి.కె.బంగ్లాలో రక్త శిబిరాలు,... జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 ( ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లామల్దకల్ మండల పరిధిలోని అమరవాయి సద్దలోనిపల్లి గ్రామాల బిజెపి అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో ఉత్తనూరు కృష్ణయ్య, గిరిని జయన్న,గౌళ్ళ కేశవులు, అమరవాయి మురళీ ధర్ రెడ్డి ,జిల్లా బిజెపి అధ్యక్షుడు రామాంజ నేయులు,మల్దకల్ మండల బిజెపి అధ్యక్షుడుతిరుపతిరెడ్డి,గద్వాలనియోజకవర్గానికి ఎమ్మెల్యేగా పోటీ చేసిన బలిగెర శివారెడ్డిలు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న అని భావించి ప్రతి ఒక్కరు బ్లడ్ ఇవ్వడం జరిగింది.ఆపదలో ఉన్నప్పుడు ఆదుకో వడమే ప్రణదానం అనే భావాన్ని ప్రతి ఒక్కరు గుర్తుపెట్టు కోవాలని.. ఈ రక్త శిబిరాలు ఏర్పాటు చేశారు.




# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో మీ పాత్ర ఎక్కడ

బిజెపి సమాధానం చెప్పాలి వలిగొండ ప్రజా గొంతుక

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో మీ పాత్ర ఎక్కడ ఉందోబిజెపి సమాధానం చెప్పాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్అన్నారు.వలిగొండ మండల కేంద్రంలో బుధవారం వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు సందర్భంగా నిర్వహించిన సమావేశంలో జహంగీర్ మాట్లాడుతూ విరోచిత తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి మతం రంగు పులిమితే చరిత్ర ఇనులవుతారనిఅన్నారు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను చెరిపివేస్తే చెరిగిపోయేది కాదని ఆయన అన్నారు పేదలకు భూ పంపిణీ చేసి ఆత్మ గౌరవాన్ని పెంచింది కమ్యూనిస్టులు అనే సత్యాన్ని గుర్తించుకోవాలన్నారు ఈ సమావేశంలో మార్టూరు బాలరాజ్ మండల కార్యదర్శి సిరిపంగి స్వామి గడ్డం వెంకటేశం కూరశ్రీనివాస్ గర్దాసు నరసింహ గంటే పాక శివకుమార్ వీర్లపల్లి ముత్యాలు కొండూరు సత్త య్య శీలం ఇందిరా బుచ్చిరెడ్డి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు



వెంకటాపురం సెప్టెంబర్ (17) ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా, వెంకటాపురం మండలంలో, ఈరోజు వి ఆర్ కె పురం పంచాయతీ కార్యాలయం ఆవరణలో ప్రజా పరిపాలన దినోత్సవం సందర్భంగా మన జాతీయ జెండా ఆవిష్కరణ జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చామని పార్టీ బలోపేతం అవుతుంది. అని పార్టీ క్యాడర్, వెంకటాపురం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీడెం మోహనరావు, చీడెం శివ,మరియు పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రాజేందర్, సీనియర్ నాయకుడు రంగయ్య నాయుడు, యువ నాయకులు డర్ర రవి, ఆంజనేయులు, రామకృష్ణ, పాండురాజు, డర్ర.నాగరాజు, పానెం నాగరాజు, గారాపు నాగరాజు, రానబోయిన రాంప్రసాద్, శ్రీకాంత్ మరియు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# మొక్కలకు ముళ్ల రక్షణ..!

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర మండలం వంగవీడు పంచాయతీ పరిధిలో లో ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్న కూలీలు వన మహోత్సవంలో భాగంగా జిల్లాలో రహదారుల పక్కన నాటుతున్న మొక్కలకు ముళ్ల కంప(ఫ్రెష్ ఉడ్)తో ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్నారు. గతంలో ప్లాస్టిక్ తో తయారు చేసిన ట్రీగార్డ్స్ ఏర్పాటు చేసేవారు. ఎకో ఫ్రెండ్లీగా మొక్కలు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో నాటిన మొక్కల చుట్టూ ముళ్ల కంప నిర్మించటం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు ఉపాధి కూలీలకు పని కల్పించవ చ్చని అధికారుల భావన. గతంలో ప్లాస్టిక్ ట్రీగార్డ్స్ ఏర్పాటు చేయగా చాలా ప్రాంతాల్లో చోరీకి గురయ్యాయి. దీంతో రహదారుల పక్కన మొక్కలకు రక్షణ లేకుండా పోయింది. జిల్లాలో అవెన్యూ ప్లాంటేషన్ కింద అన్ని పంచాయతీల్లోని ప్రధాన రహదారులు, అంతర్గత రోడ్లు పక్కన ఇప్పటివరకు 360 కి.మీ. పొడ వున 1.47 లక్షల మొక్కలు నాటి వాటికి ముళ్ల కంపతో ఫెన్సింగ్ ఏర్పాటు చేసి నట్టు అధికారులు చెబుతున్నారు. నాటిన ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేస్తున్నారు. ఈ నెలాఖరు వరకు అవెన్యూ ప్లాంటేషన్ కొనసాగుతుందని డీఆర్డీఏ అధికారులు గ్రామ పంచాయతీ కార్యదర్శి సాయి కుమార్ తెలిపారు.



# ఘనంగా విశ్వకర్మజయంతి

రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి ప్రజాగొంతుక (పాపన్నపేట, సెప్టెంబర్ 17)

తెలంగాణ లోని విశ్వకర్మలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని పాపన్నపేట మండల అ సంఘం అధ్యక్షుడు వడ్ల కుబేరుడు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో విశ్వకర్మ భగవానుడి చిత్ర పటానికి పూల మాల వేసి జయంతిని సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చేతి వృత్తులు తగ్గుతున్న నేపథ్యంలో విశ్వకర్మ లకు ప్రభుత్వం సహకారం అందించాలన్నారు. ఈసందర్భంగా సంఘం నాయకులు కమ్మరి సాయిలు,లక్ష్మణ్,వెంకటేశం, శివకుమార్,నాగరాజు,రఘు,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

ప్రజాగొంతుక (పాపన్నపేట, సెప్టెంబర్ 17)

పాపన్నపేట మండల కేంద్రంలో బుధవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వివిధ ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీఓ కార్యాలయం వద్ద డీఎల్పీఓ సురేశ్ బాబు, వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ఏఓ నాగమాధురి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ నర్సింలు జెండా ఆవిష్కరించారు





RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం18 సెప్టెంబర్ 2025

# లబ్ధిదారులకు సి యం ఆర్ చెక్కుల పంపిణీ

గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 17 ప్రజా గొంతుక న్యూస్





గొల్లపెల్లి మండలం తిరుమలాపూరం గ్రామంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైనటువంటి చెక్కులను ఏ ఈ ఓ గంగాధర్ కార్యదర్శి విక్రమ్ బి సి సెల్ అధ్యక్షుడు కాశ గంగాధర్ రాజ్ కుమార్ చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది.చెక్కులను అందుకున్న లబ్ధిదారులు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తలహా ,వంశీ,అబ్దుల్, ఖలీద్,యాకుబ్, రవీందర్,సుధాకర్, చంద్రయ్య, మహేశ్,రఫీక్,యూసుఫ్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ ఉపాధ్యాయునికి ఘనంగా సన్మానం

బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్న ఆశ్రమ పాఠశాల కట్రావత్ రాజు ఎస్టిటి కొత్తపల్లి. చౌడాపూర్ మండల కేంద్రంలో విద్యావనరుల కేంద్రం ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం వేడుకలు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసప్ప. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):





వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో విద్యావనరుల కేంద్రం విద్యా అధికారి రాంచందర్ ఆధ్వర్యంలో రైతు వేదిక ప్రాంగణంలో ఘనంగా గురుపూజోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.అదేవిధంగా మండలంలోని కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కట్రావత్ రాజు నాయక్ చౌడాపూర్ మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా బెస్ట్ టీచర్ అవార్డును ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. మాట్లాడుతూ గురువులని సన్మానించుకోవడం మన సాంప్రదాయం రేపటి విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే గురువు మరియు సమాజ మార్గదర్శకులని అన్నారు.విద్యార్థుల రేపటి భవిష్యత్తు బాగుండాలంటే నేటి ఉపాధ్యాయులపై ఆధారపడి ఉందని తెలిపారు.అదేవిధంగా బుధవారం రోజు ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బసప్ప మా పాఠశాల తరుపున ఉత్తమ ఉపాధ్యాయులుగా రాజు ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందని కొనియాడుతూ విద్యార్థుల సమక్షంలో మరొక్కసారి ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. ఉపాధ్యాయులను గౌరవించడం మన సాంప్రదాయమని కొనియాడారు.సర్వేపల్లి రాధాకృష్ణ గుర్తుచేస్తూ ఉపాధ్యాయుడు నుండి ఉప రాష్ట్రపతి వరకు ఎదిగి ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన వ్యక్తి అలాంటి వ్యక్తిని అందరు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు,హాస్టల్ సిబ్బంది, ఉన్నారు.



## మౌలిక వసతులతో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వం..హెచ్ఎమ్ రమేష్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

ఓదెల మండలం కనగర్తి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బుధవారం ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ జరిపి, ప్రధానోపాధ్యాయులు వై.రమేష్ ప్రసంగించారు. ప్రభుత్వాలు ప్రజల కోసం, విద్యార్థుల సంక్షేమం కోసం, రాష్ట్ర, దేశ అభివృద్ధి కోసం కృషి చేస్తాయని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో మౌలిక వసతులు, అదనపు తరగతి గదులు, తాగునీటి వసతి, మరుగుదొడ్లు, డిజిటల్ తరగతులు, ఏఐ, ఎక్స్ఎల్ వంటి ఆధునిక సదుపాయాలను కల్పించడం ద్వారా విద్యను మరింత నాణ్యంగా అందించడానికి కృషి చేస్తోందని వివరించారు. ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ ఇవ్వడం ద్వారా విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడంలో విజయవంతమైందని తెలిపారు. విద్యార్థులు పాఠశాలల్లో లభించిన సౌకర్యాలకుగాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.



## తుమ్మలూరు గ్రామంలో... ఘనంగా విశ్వకర్మ పూజ వేడుకలు

ముఖ్య అతిథులుగా కడారి జంగయ్య యాదవ్, మద్ది కరుణాకర్ రెడ్డి
(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 17:)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుమ్మలూరు గ్రామంలో...జై విశ్వకర్మ జై జై విశ్వకర్మ బుధవారం విశ్వకర్మ మనుమయ సంఘం వారి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ విశ్వకర్మ పూజ మహోత్సవం నిర్వహించడం జరిగింది ఈ పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కడారి జంగయ్య యాదవ్ మద్ది కరుణాకర్ రెడ్డి కబడి చైర్మన్ ఆమనగంటి ప్రశాంత్ రెడ్డి సిహెచ్ మహేందర్ రెడ్డి పులిగిల్ల గోవర్ధన చారి కటికల శ్రీహరి విద్యాసాగర్ రెడ్డి తుమ్మలూరు సెక్రటరీ అలివేలు ఏఎస్ఐ రమేష్. ఎం.డి. మెహబూబ్, అలాగే ఇతరులు ప్రముఖులు భక్తులు గ్రామస్తులు నాయకులు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమానికి అన్న ప్రసాద దాతలుగా వేములకొండ కృష్ణాచారి వేములకొండ కలమ్మ పాలోజు కుమార చారి పాలోజు సంధ్య ఉన్నారు ఇట్టి కార్యక్రమం సంఘం అధ్యక్షుడు పాలోజు శంకరాచారి ప్రధాన కార్యదర్శి వేములకొండ ప్రసాద్ చారి ఉపాధ్యక్షుడు పాలోజు అశోక్ చారి కోశాధికారి పాలోజు వీరాచారి ప్రచార కార్యదర్శి పాలోజు యాదయ్య చారి అధ్యక్షుడు పాలోజు రవీందర్ చారి పాలోజు కృష్ణ చారి వేములకొండ బాలా చారి పాలోజు మధు చారి పాలోజు శివచారి, పాలోజు మాధవాచారి మరియు తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు



## శ్రీ విరాట్ విశ్వకర్మ వేడుకలలో పాల్గొన్న దంతోజి నరసింహ చారి

రాచూలూరు గ్రామంలో.. విశ్వకర్మ వేడుకలు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 17:)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని రాచులురు గ్రామంలో.. డైనమిక్ లీడర్ దంతోజి నరసింహ చారి మాట్లాడుతూ... విశ్వకర్మ భగవానుడు వేదాలలో ప్రపంచ సృష్టికర్త, దేవశిల్పి, విశ్వనిర్మాతగా వర్ణించబడ్డారు. ఆయన్ని విశ్వకర్మ (అంటే విశ్వాన్ని నిర్మించేవాడు) అని పిలుస్తారు. ఋగ్వేదం (రిజివేద)ఋగ్వేదంలో విశ్వకర్మ సూక్తం (10వ మ???లము, 81%-%82 సూక్తాలు) విశ్వకర్మునికి అంకితమైంది.ఆయన్ని "విశ్వకర్మణే పూరుషాయ" అని పిలుస్తూ, సర్వవిశ్వానికి మూలకారణం, దేవతల పితామహుడుగా గౌరవించారు.వేదం ఆయన్ని ఒకే ఒక సర్వజ్ఞుడు, సర్వశక్తిమంతుడు, సర్వకర్త అని పేర్కొంటుంది.యజుర్వేదంయజుర్వేదంలో విశ్వకర్మను విశ్వాన్ని ఐదు మూలభూతాల రూపంలో నిర్మించినవాడు అని చెబుతుంది.దేవతలకు శిల్పం, యజ్ఞవేదికలు,దివ్యాయుధాలు అందించిన శిల్పి ఆయన. అథర్వవేదంఅథర్వవేదం విశ్వకర్ముని సర్వశక్తిమంతుడు, విశ్వ రూపి అని వర్ణిస్తుంది.

# ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 17 ప్రజా గొంతుక న్యూస్



భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు ధర్మపురి ఇన్చార్జ్ కన్నం అంజన్న గారి ఆధ్వర్యంలో పెగడపల్లి మండలం లో బీజేపీ మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి గారి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకం ఆవిష్కరించారు అనంతరం, అంబేద్కర్ చౌరస్తాలో భారతదేశ ప్రధానమంత్రి మోడీ 75వ జన్మదిన పురస్కరించుకొని ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు పండ్లు ఫలాలు పంచి అనంతరం కాటం నరసింహారెడ్డి గారు రాజరాజేశ్వర రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో 30 మంది కార్యకర్తలు రక్తదానం చేయడం జరిగింది రక్తదాన శిబిరంలో పాల్గొన్నవారు జిల్లా ఉపాధ్యక్షులు గుజ్జుల వేణుగోపాల్ రెడ్డి ప్రధాన కార్యదర్శిలు పిల్లి శ్రీనివాస్ నలవాల తిరుపతి బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధనికల నవీన్ జిల్లా అధికార ప్రతినిధి మర్రి పెల్లి సత్యం సేవాపక్షం కార్యక్రమ ఇంచార్జ్ కట్ట మహేష్ సేవా పక్షం కన్వీనర్ జక్కుల హరీష్ జిల్లా అధికార జిల్లా అధికార ప్రతినిధి మర్రిపల్లి సత్యం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చింతకింద అనసూర్య మాజీ మండల అధ్యక్షులు గంగుల కొమురెల్లి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సంకిటి రవీందర్ రెడ్డి ఐటీ సెల్ సాయి ధర్మారం మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి గారు మండల ప్రధాన కార్యదర్శులు తోడేటి గట్టయ్య, సేవా పక్షం కార్యక్రమ ఇంచార్జ్ షేర్ అంజన్న కొత్తూరి బాబు , అంకమల్ల మండల ఉపాధ్యక్షులు కోట మల్లేశం సాయిల తిరుపతి మండల కార్యదర్శులు అజ్మీర తిరుపతి నాయక్ కడారి జనార్ధన్ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు తడగొండ శ్రీనివాస్ ఎస్టీ మోర్చా నాయకులు ఇంద్ర నాయక్ శక్తి కేంద్ర ఇన్చార్జిలు కూన సాగర్ క పాలోజి శ్రీరామ్ పూసాల సునీల్ కన్నం పవన్ కళ్యాణ్ చేపూరి సురేష్ క్యా స నవీన్ తిర్యాని అజయ్ మన్నె రమేష్ కాసెట్టి రాజు బూత్ అధ్యక్షులు నిఖిల్ గౌడ్ రాయుడు కడారి రాజిరెడ్డి క్యా స సందీప్ సాగర్ తిరుపతి సోమిరెడ్డి తిరుమల్ రెడ్డి భాస్కర్ రెడ్డి రాజశేఖర్ రంగు సాగర్ గనంతల పరశు రాం లక్ష్మీనారాయణ చిక్కుల మహేష్, షేర్ అజయ్,



## కనగర్తి క్రీడాకారుల ఘన విజయం... రాష్ట్రస్థాయి దశలోకి రిషి,కీర్తన,అక్షిత

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

కరీంనగర్ అంబేద్కర్ స్టేడియం వేదికగా బుధవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి బాక్సింగ్ పోటీలు ఘనంగా జరిగాయి. ఈ పోటీల్లో ఓదెల మండలం కనగర్తి క్రీడాకారులు తమ పంచులతో ప్రత్యర్థులను బెంబేలెత్తి మూడు స్వర్ణ పతకాలను సాధించి మెరిసారు.42 కిలోల విభాగంలో దామ రిషి చరణీ, 60 కిలోల విభాగంలో దొడ్డి కీర్తన, 64 కిలోల విభాగంలో వేల్పుల అక్షితలు బంగారు పతకాలు సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. రీజనల్ స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థులు, కరీంనగర్ బాక్సింగ్ అకాడమీ క్రీడాకారులను సమర్థవంతంగా ఎదుర్కొంటూ అద్భుత ప్రతిభ కనబర్చారు. మూడు విభాగాల్లోనూ విజేతలుగా నిలవడం కనగర్తి క్రీడాకారులకు గర్వకారణం కాగా, వీరి విజయం స్థానిక క్రీడా ప్రియుల్లో ఉత్సాహాన్ని రేకెత్తించింది.విజేతలను మరియు విజయానికి మార్గదర్శకుడైన కోచ్ పీడీ, విష్ణువును పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఓదెల ఎంఈఓ వై.రమేష్, ఉపాధ్యాయ బృందం హృదయపూర్వకంగా అభినందించారు. క్రీడల పట్ల విద్యార్థుల కృషి, అంకితభావాన్ని ప్రశంసిస్తూ భవిష్యత్తులో మరింత ఎత్తులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# జాతీయ సమైక్యతా దినోత్సవ శుభాకాంక్షలు

కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మునుగోడు మాజీ శాసన సభ్యులు
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




తెలంగాణ జాతి ఆత్మ గౌరవానికి, ప్రజల ఆకాంక్షలకు ప్రతీకగా ఏర్పడిన ఈ తెలంగాణ రాష్ట్రం ప్రతి ఒక్కరి త్యాగాలతో సాధించబడింది. తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరులను స్మరించుకుంటూ,రాష్ట్ర నిర్మాణంలో భాగస్వాములైన ప్రతి తెలంగాణ వాసికి ఈ జాతీయ సమైక్య దినోత్సవం ఒక గర్వకారణమని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, రైతు సంక్షేమం, విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తూ తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దడమే మన లక్ష్యం. తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన మునుగోడు మాజీ శాసన సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి.



# గూళ్ళ అంజన్ కుమార్‌కి నేషనల్
## గ్రీన్ కార్ప్స్ బ్రాండ్ అంబాసిడర్ బాధ్యతలు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

తెలంగాణ రాష్ట్ర పర్యావరణం, అడవులు మరియు సాంకేతిక శాఖకు చెందిన నేషనల్ గ్రీన్ కార్ప్స్ (ఎన్ జి సి ) బ్రాండ్ అంబాసిడర్‌గా గూళ్ళ అంజన్ కుమార్ నియమితులయ్యారు. ఈ నియామకాన్ని ఆదివారం అధికారికంగా ప్రకటించారు. గూళ్ళ అంజన్ కుమార్ ఇదివరకు పెద్దపల్లి జిల్లా ఎన్‌జీసీ కోఆర్డినేటర్‌గా విశేషంగా సేవలందించారు. ప్రస్తుతం ఆయన పెద్దపల్లి జిల్లా జడ్పీహెచ్ఎస్ ఎన్టీపీసీ జ్యోతినగర్ పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అంజన్ కుమార్ మాట్లాడుతూ, ఈ నియామకం పర్యావరణ పరిరక్షణ, విద్యా రంగంపై నా కృషికి లభించిన గుర్తింపుగా భావిస్తున్నాను. బ్రాండ్ అంబాసిడర్‌గా పర్యావరణ సంరక్షణపై సమాజంలో విశేష అవగాహన పెంచేందుకు, ముఖ్యంగా యువతలో పర్యావరణ పట్ల చైతన్యం కలిగించేందుకు శ్రమిస్తాను. భవిష్యత్తు తరాలకు శుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం అందించడం నా ప్రధాన లక్ష్యం అని తెలిపారు. అతని నియామకంతో జిల్లా విద్యార్థులు, ఉపాధ్యాయులు, పర్యావరణ ప్రియులు హర్షం వ్యక్తం చేశారు.




# టైం స్కూల్లో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:17

హాలియా టైం స్కూల్లో సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని పాఠశాలలో పతాక వందనం,విద్యార్థుల పఠనాలు,ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్నినృత్యాలు,పాటలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథులుగా మంద నరేందర్ రెడ్డి ,కత్తి కోటి రెడ్డి,హాజరయ్యారు. ప్రధానోపాధ్యాయులైన కత్తి కోటిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జరిగిన చారిత్రక సంఘటనలపై విశ్లేషణాత్మకంగా మాట్లాడారు. తెలంగాణ విమోచన దినోత్సవం మన చరిత్రలో ఒక గొప్ప మలుపు. నిజాం పాలన నుండి విముక్తి పొందిన ఈరోజు మన కోసం ఎంతోమంది పోరాడారు. మనం స్వాతంత్ర్య సమరయోధులను, వీరులను స్మరించాలి. అని పేర్కొన్నారు. విద్యార్థులు తెలంగాణ స్వాతంత్ర్య ఉద్యమం గురించి మాట్లాడుతూ దేశభక్తిని చాటారు. పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ వేడుకను విజయవంతంగా నిర్వహించారు.

# ప్రజాపాలన దినోత్సవం,సందర్భంగా, జాతీయ జెండా ఆవిష్కరణ

గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 17, ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్






తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా, తిరుమలపురం గ్రామం లో మండల కాంగ్రెస్ బి సి సెల్ అధ్యక్షుడు కాశ గంగాధర్ ఆధ్వర్యంలో, పంచాయతీ సెక్రెటరీ, విక్రమ్ జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు, తెలియజేశారు. ఈ సందర్భంగా విక్రమ్ మాట్లాడుతూ,తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని, తెలంగాణ బానిస సంకెళ్లు తెంచిన చారిత్రాత్మక ఘట్టం 1948 సెప్టెంబర్ 17న ఆవిష్కృతమైందని రాచరిక పాలన అంతమై దొరల దాష్టికం అంతమైన సందర్భం భారత వనిలో విలీనంతో మొదలైన, ప్రజాస్వామిక ప్రస్థానం నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా సామాన్యులే సాయుధులై తిరగబడ్డ రోజు, నిజాం పాలనకు చరమగీతం పాడిన రోజు, రజాకార్ల మూకలను అణిచివేసిన తెలంగాణ సాధించిన రోజు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ యం లక్ష్మీ ఆశ మంగ వసంత పాఠశాల పిల్లలు గ్రామ పంచాయతీ సిబ్బంది. గ్రామ పెద్దలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినం
# పురస్కరించుకొని రక్తదాన శిబిరం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో భారత ప్రధాని విశ్వ గురువు నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తం భారత జవాన్లకు అవసరపడే విధంగా పంపించే దిశగా నాయకులకు కృషి చేయడం జరుగుతుంది నరేంద్ర మోడీ పాలనను చూసి ప్రపంచ దేశాలు భారత్ వైపు చూస్తున్నారు భారత్ ను విశ్వ గురువుగా నిల్పడమే తన ధ్యేయంగా పెట్టుకొని పనిచేస్తున్న నరేంద్ర మోడీ నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు శగా చంద్రశేఖర్ రెడ్డి, మునుగోడు నియోజకవర్గ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్ జిల్లా నాయకులు రమణ గోని శంకర్ బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దిండు భాస్కర్, టౌన్ మండలం అధ్యక్షులు కడారి కల్పన, కైరంకొండ అశోక్, బీజేవైఎం మండలం అధ్యక్షులు పబ్బు వంశీ గౌడ్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి ఉడుగు యాదయ్య, పాలకూర్ల జంగయ్య, బత్తుల జంగయ్య, కయితీ రమేష్, దుర్గా కృష్ణ, మునుగాలా రాజశేఖర్ రెడ్డి అన్నెపల్లి శ్రీకాంత్ రెడ్డి, మునుగాలా తిరుపతి రెడ్డి, అలె చిరంజీవి, ఓరుగంటి భాను, ఉడుగు వెంకటేష్ పందుల శరత్ చింతపల్లి వినయ్ వూర సృజన్ మరియు బీజేవైఎం కార్యకర్తలు పాల్గొన్నారు



# తెలంగాణ విమోచన దినోత్సవం కార్యక్రమంలో శ్రీరాములు యాదవ్

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 17:)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ %-% భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బడంగ్పేట్ గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవం అత్యంత ఘనంగా, దేశభక్తి ఉత్సాహంతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొనడం జరిగింది కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, "జై తెలంగాణ %-% జై భారత్" నినాదాలతో వేదిక మార్మోగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ

## ఓదెల మండలంలో తెలంగాణ విమోచన దినోత్సవం,
# నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం






ఓదెల మండల కేంద్రంలో జగదాంబ సెంటర్‌లో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ జరిగింది. అనంతరం మండల అధ్యక్షుడు కారెంగుల శ్రీనివాస్ తెలంగాణ అమరవీరులు, నిజం పాలనలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులు అర్పించారు. ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున దేవాలయంలో, భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ రాముల వారి ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు, కేక్ కటింగ్, స్వీట్ పంపిణీ కార్యక్రమాలు జరిగాయి. కారెంగుల శ్రీనివాస్, నరేంద్ర మోడీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు మెంబర్, సర్పంచి, ఎంపిటిసి, జెడ్పిటిసి గెలుపున ధీమా వ్యక్తం చేశారు. రేణుకా దేవి తెలంగాణ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు, అలాగే సేవ పక్షం లో భాగంగా పెద్దపల్లి అసెంబ్లీలో రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్, ఎక్స్ ఎంపీపీ కునారపు రేణుకా దేవి, తీర్థాల కుమారస్వామి, మండల ప్రధాన కార్యదర్శి మెరుగు సారంగం, మేడుదుల రాజకుమార్, ఉపాధ్యాయులు రామినేని రాజేంద్రప్రసాద్, పోలోజు శ్రీహరి, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కొత్తం శ్రీనివాస్ రెడ్డి, బూత్ అధ్యక్షులు వంగరి చందు, రాంనేని రాజు, గొర్రె సంతోష్, మేకల రవి, కందుల శ్రీనివాస్, చింతం సత్యనారాయణ, కొక్కులా శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి, గాజుల్ రాజేందర్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# ప్రతి ఇంటి ఇంటికి విశ్వకర్మ
## భగవానుని చరిత్ర తీసుకెళ్లాలి

గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 17 ప్రజా గొంతుక న్యూస్

గొల్లపల్లి మండల కేంద్రంలో విశ్వకర్మ భగవానుని జయంతి సందర్భంగా మండలంలోని విశ్వకర్మలకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు మాట్లాడుతూ సకల వృత్తులకు సకల కళలకు సర్వ మానవాళికి అవసరాలు తీర్చిన విరాట్ స్వరూపుడు విశ్వకర్మ భగవానుడు అలాంటి విశ్వకర్మ భగవానుడిని ఆరాధిస్తే ప్రపంచ చలనానికి తోడ్పడే అందరినీ స్మరించుకున్నట్లే అని అన్నారు కష్టజీవులు కర్మవీరులు ధర్మవీరులు మన దైవ స్వరూపులు కమ్మరి కొలిమి కుమ్మరి చక్రం శాలల మగ్గం శరీర కష్టం కుదింపజేసే గొడ్డలి రంభం కొడవలి నాగలి ఇలా సహస్రవృత్తుల సమస్త చిహ్నాలను దేవతల్లో కనిపిస్తాయి ఏ దేవత చేతిలో ఏ పరికరం ఉన్నా ఎవరి చేతిలో ఏ ఆయుధం ఉన్న అవన్నీ విరాట్ విశ్వకర్మ సృజించిన చిహ్నాలే అని మనకు వేదాలు చెబుతున్నాయి అని అన్నారు సకల దేవతలను సృజించి వారికి మహిమాన్విత భవనాలను నిర్మించింది విశ్వకర్మనే అని మనకు పౌరాణిక గ్రంథాలు చెబుతున్నాయి అని అలాంటి విశ్వకర్మ జయంతి ఉత్సవాలలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గ ఇన్చార్జి కన్నం అంజన్న ధర్మపురి కన్వీనర్ కొమ్ము రాంబాబు జిల్లా ప్రధాన కార్యదర్శిలు పిల్లి శ్రీనివాస్ నడవాల తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు గుజ్జుల వేణుగోపాల్ రెడ్డి మాజీ మండల అధ్యక్షులు కట్ట మహేష్ సీనియర్ నాయకులు ధనికుల నవీన్ బరిగల భూమయ్య కొక్కు లక్ష్మణ్ కళ్యాణ్ ఎదులపురం సాయి దూష ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# సుల్తాన్ పూర్ గ్రామ ప్రజలకు బస్సు
## సౌకర్యం కల్పించిన శ్రీరాముల యాదవ్

రామకృష్ణ రెడ్డికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసిన సుల్తాన్ పూర్ గ్రామ ప్రజలు
(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 17:)




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్నగర్ మండల కేంద్రంలోని సుల్తానపూర్ గ్రామ ప్రజలకు శుభవార్త!గత 6 సంవత్సరాలుగా అందుబాటులో లేని ఆర్టీసీ బస్సు సౌకర్యం ఈ రోజు నుండి తిరిగి ప్రారంభమైంది. ఈ బస్సు ప్రారంభం కోసం గ్రామ ప్రజల తరఫున అనేకసార్లు ప్రయత్నాలు జరిగాయి. ముఖ్యంగా 10 రోజుల క్రితం మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు మిదని డిపోను అధికారులతో మాట్లాడి గ్రామ ప్రజల అవసరాన్ని వివరించారు. దాని ఫలితంగా బస్సు సౌకర్యం కల్పించడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో రాళగుండం రామకృష్ణ రెడ్డి ప్రత్యేక చొరవ ఎంతో కీలకమైంది. ఆయన నిరంతర కృషి, పట్టుదల వల్లే ఈ రోజు సుల్తానపూర్ గ్రామానికి ఆర్టీసీ బస్సు తిరిగి వచ్చింది. గ్రామ ప్రజల తరఫున అందరికీ కృతజ్ఞతలుతెలుపుతున్నాము ముఖ్యంగా మిదని డిపో మేనేజర్ కి, ఈ సౌకర్యం కల్పించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు. సుల్తానపూర్ ప్రజల సౌలభ్యం కోసం ఇది ఒక పెద్ద విజయం!

# నూతన రాజకీయ పార్టీని ప్రకటించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



తెలంగాణ రాజ్యాధికార పార్టీ(టి ఆర్ పి) గా ప్రకటించిన మల్లన్న. బీసీలను రాజ్యాధికార పీఠం వైపు నడిపించడం కొరకు ఈ పార్టీ పని చేస్తుందని,టిఆర్పి పార్టీ రాబోయే అన్ని ఎన్నికల్లో ఈ పార్టీ పోటీ చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ చౌటుప్పల్ మున్సిపల్ మరియు మండల కన్వీనర్ గట్టు మొగలయ్య ముదిరాజ్, గంధ మల్ల శ్రీనివాస్, జేట్ట కృష్ణ, ముత్యం,వేణు, బిక్షం, నాగరాజు, నక్క శివకుమార్, బొల్లమోని నరసింహ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం18 సెప్టెంబర్ 2025

## వర్ధన్నపేట మండలం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు.

ప్రజా గొంతుక వర్ధన్నపేట ఆగస్టు 17,



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహం వద్ద , బిజెపి జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు లు కొండేటి సత్యం ఆధ్వర్యంలో ఇల్లంద గ్రామంలో మరియు కట్ర్యాల గ్రామంలోతెలంగాణ విమోచన దినోత్సవం జరిగింది. ఆ తర్వాత నరేంద్ర మోడీకి జన్మదిన సందర్భంగా ప్రభుత్వ వైద్యశాలలోని పేషెంట్స్ కి పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడంజరిగింది. ఈకార్యక్రమానికిముఖ్యఅతిథిగా గౌరవ మాజీ ఎమ్మెల్యే శ్రీ వన్నాల శ్రీరాములు గారు విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది, ఇల్లంద గ్రామంలో ఎంపీటీసీ ఎన్నికల మండల కన్వీనర్ రాయపురపు కుమారస్వామి చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఆ తర్వాత నిజాం పరిపాలనలో నిరంకుశ నైజాం పాలకులకు వ్యతిరేకంగా మన రాష్ట్ర ప్రజల పోరాటం ఆనాటి మన దేశ హోంశాఖ మాత్యులు సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి సైనిక చర్యతో నైజాం పాలకుల తోకముడిచారనితెలియజేసినారుఈకార్యక్రమంలో ఎంపీటీసీ మండల ఎన్నికల కన్వీనర్ రాయపురపు కుమారస్వామి. కోకన్వీనర్ జిల్లా కౌన్సిల్ మెంబర్ మైస రాము . పట్టణ మాజీ అధ్యక్షులు పెద్దూరు రాజుగారు, సీనియర్ నాయకులు నాంపల్లి యాకయ్య బోయినపల్లిదేవేందర్ రావు నాలగోని నర్సింగరావు, తాళ్లపల్లి కృష్ణమూర్తి అయిత రవి,గుడ్ల సుభాష్ కిసాన్ మోర్చా తదితరులు పాల్గొన్నారు



## రాష్ట్రస్థాయి ఫోటోఎక్స్ పోకు రావాలని కేఎల్ఆర్ కు ఆహ్వానం

మామిడిపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీతో భేటీ
బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి: లక్ష్మారెడ్డి

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ లో కేఎల్ఆర్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ఫోటో, వీడియా గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరగనున్న హైదరాబాద్ ఫోటోట్రేడ్ ఎక్స్ పోకు ముఖ్య అతిథిగా రావాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని ఆహ్వానించారు. తుక్కుగూడ కార్యాలయంలో... హైదరాబాద్ ఫోటో ఎక్స్ పో రాష్ట్ర సదస్సు పోస్టర్ ను కేఎల్ఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఫోటో, వీడియా గ్రాఫర్స్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని అన్నారు. ఈనెల 19,20,21 తేదీల్లో నార్సింగి ఓం కన్వెన్షన్ జరిగే వర్క్ షాపులో ఫోటోగ్రఫిలో వచ్చే ఆధునాతన మార్పులను వివరిస్తామని అసోసియేషన్ సభ్యులు తెలిపారు. అంతకు ముందు... బడంగ్ పేట కార్పొరేషన్ మామిడిపల్లి గ్రామంలో ఈనెల 22 నుంచి 27వరకు జరిగే శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాలకు రావాలని ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మారెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా వేదపండితులు కిచ్చెన్నగారికి ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.



## వరంగల్ జిల్లా:

ప్రజా గొంతుక వర్ధన్నపేట

వర్ధన్నపేట మండలం తిరుమరాయపల్లి క్రాస్ వద్ద రెండు బైకులు డీ..
భూక్య పాప(48) అనే వ్యక్తికి తీవ్ర గాయాలు..
108 లో ఎంజీఎం తరలించిన స్థానికులు..

## బీజేపీ రమేష్‌కు పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్ష నియామకం

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



ఓదెల మండలం పొత్కపల్లి గ్రామానికి చెందిన శనిగరపు రమేష్, తన నిబద్ధత, కృషి ద్వారా పార్టీకి ఎన్నో పదవులు చేపట్టారు. మండల దళిత మోర్చా, మండల యువమోర్చా అధ్యక్షుని, కరీంనగర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దళిత మోర్చా కార్యవర్గ సభ్యుని, జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి, ఓదెల మండల పార్టీ అధ్యక్షునిగా సేవలందించి పార్టీని గ్రామగ్రామానికి విస్తరించారు. తాజాగా బీజేపీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా నియామకం చేయబడిన రమేష్, కష్టపడి పనిచేస్తే పదవులు వస్తాయని మరోసారి రుజువుచేశారు. తన నియామకానికి పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు గుజ్జుల రామకృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు కు కృతజ్ఞతలు తెలిపారు.



## మద్దూరులో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు, మరియు ప్రధాని నరేంద్ర మోడీ 76వ జన్మదిన వేడుకలు.

(ప్రజాగొంతుక. రిపోర్టర్. బాలకృష్ణ) సెప్టెంబర్:17:: మద్దూరు న్యూస్::

సిద్దిపేట జిల్లా, మద్దూరు మండల కేంద్రంలో, మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు మోకు ఉదయ్ రెడ్డి ఆధ్వర్యంలో, బుధవారం నాడు, సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని, వారు జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు, నిజాం మరియు రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలు అర్పించిన అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న మద్దూరు మండల బిజెపి నాయకులు మేక సుధర్మ మాట్లాడుతూ, భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చినప్పటికీ, తెలంగాణ ప్రాంతం మాత్రం రజాకార్ల మరియు నిజాం రాజుల కబంధహస్తాలో చిక్కుకొని ప్రజల మాన ప్రాణాలకు రక్షణ లేకుండా తెలంగాణ ప్రాంత ప్రజలను చిత్రహింసలకు గురి చేశారని, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ పోలో పేరుతో నిజాం రాజుల మెడలు వంచి తెలంగాణ ప్రాంతాన్ని 1948 సెప్టెంబర్ 17న భారతదేశంలో విలీన చేయడం జరిగిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణను పాలించిన పాలకులు విమోచన దినాన్ని అధికారికంగా జరపలేదని, భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గత మూడు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం అధికారికంగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.



## గుమ్మడవెల్లి గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 17:)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల కేంద్రంలోని గుమ్మడవెల్లి గ్రామంలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినం సందరరేగా గుమ్మడవెల్లి గ్రామంలో బూత్ అధ్యక్షులు తాళ్లవిష? గౌడ్ నాగటి రాజు గ్రామ శాఖ అధ్యక్షులు ఏకుల మల్లేష్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది తెలంగాణ రజాకార్ల ఆగడాలకు సర్దార్ వల్లభాయ్ పటేల్ వారు అఘాట్యాలను ఎండగడుతూ భారతదేశ హైదరాబాద్ సంస్థలని సెప్టెంబర్ 17 విమోచన దినంగా ప్రకటించడం జరిగింది. కొంతమంది ఓటు రాజకీయాల కోసం వాళ్ళ ప్రభుత్వాలు ఏర్పడ్డాక ఒక మాట ఏర్పడక ముందుకు ఒక మాట మాట్లాడుతూ తొత్తులుగా మారడం జరిగింది కాబట్టి అదే విధంగా కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ గత ఐదు సంవత్సరాల నుండి విమోచన దినంగా ప్రకటించాలని సూచించడం జరిగింది దానికి అనుగుణంగా గ్రామ పెద్దలు బిజెపి సీనియర్ నాయకులు సొసైటీ డైరెక్టర్ గౌర వెంకటేష్ మాజీ అధ్యక్షులు అజిలాపురం వెంకటేష్ గౌడ్ మాజీ సర్పంచ్ ప్రభాకర్ కొత్త నరసింహ ఏ కుల లింగం ఉండేల మహేందర్ ఉండేలా యాదగిరి గ్రామ పెద్దలు కార్యక్రమాన్ని పాల్గొని విజయవంతం చేయడం జరిగింది



## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్
ప్రజా గొంతుక (మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 17)

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ జెండానుఆవిష్కరించిఈ సందరరేగా ఎస్పీ గారు మాట్లాడుతూ %--% సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి క ృషి, పట్టుదలతో 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ సువిశాల భారతదేశంలో విలీనం అయ్యి ప్రజాస్వామ్య దశలోకి ప్రవేశించిందని వివరించారు. రాచరిక పరిపాలన నుండి ప్రజల పాలన వైపు వచ్చిన ఈ పరివర్తన ప్రజాస్వామ్య శక్తికి ప్రతీక అని పేర్కొన్నారు. అదేవిధంగా, ఎస్పీ పోలీసు సిబ్బందిని ఉద్దేశించి %--% ప్రజల రక్షణే తమ ధ్యేయమని, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని సూచించారు. అధికారులు, సిబ్బంది మరింత సమన్వయంతో, నిజాయితీతో విధులు నిర్వహించి జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మెదక్ అదనపు ఎస్పీ శ్రీ ఎస్. మహేందర్ , మెదక్ డీఎస్పీ శ్రీ ప్రసన్న కుమార్, సైబర్ క్రైమ్ డీఎస్పీ శ్రీ సుభాష్ చంద్రబోస్, ఏఆర్ డీఎస్పీ శ్రీ రంగా నాయక్ , డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ శ్రీ మధుసూదన్ గౌడ్ మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్బీ ఇన్స్పెక్టర్ శ్రీ సందీప్ రెడ్డి సీసీఎస్ ఇన్స్పెక్టర్ క ృష?మూర్తి గారు, ఆర్ఐలు రామక ృష? , శ్రీ శైలేందర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## క్షుద్రపూజలు కలకలం

: వరంగల్ జిల్లా మైలారంలో క్షుద్రపూజలు కలకలం రేపుతున్నాయి. రాయపర్తి మండలం మైలారంలోని ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో గుర్తుతెలియని దుండగులు క్షద్రపూజలు చేసిన ఆనవాళ్లు కనిపించడంతో విద్యార్థులు..స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు. తరగతి గదుల ముందు పసుపు, కుంకుమ, నిమ్మకాయలతో విచిత్రమైన ఆక ృతులు దర్శనమివ్వడం చూసి విస్తుపోయిన ఉపాధ్యాయులు పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. విజువల్స్

## బి.ఆర్.ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం

జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 17 ప్రజా గొంతుక న్యూస్



ధర్మపురి మాజీ మంత్రి కొప్పుల. ఈశ్వర్ ఆదేశాల మేరకు రాంబద్రునిపల్లి గ్రామంలో బి. ఆర్. ఎస్ పార్టీ పెగడపల్లి మండల అధ్యక్షుడు లోక. మల్లారెడ్డి ఆధ్వర్యంలో బి. ఆర్. ఎస్ పార్టీ విస్త ృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ఎల్లప్పుడూ బి. ఆర్. ఎస్ పార్టీ కి అండదండగా ఉంటున్న ఈ గ్రామం రాబోయే స్థానిక యం పీ టీ సీ జెడ్ పీ టీ సీ ,గ్రామాలలో సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకోవడానికి మరియు రాబోయే రోజుల్లో బి. ఆర్. ఎస్ పార్టీని బలోపేత%శీ% చేయడానికి ప్రతి ఒక్కరు ఒక సైనికుడిగా పనిచేస్తూ ఎవరి గ్రామంలో వారు మన ఈశ్వర్ అన్న మన గ్రామం కోసం ఇచ్చిన నిధులను,మనం చేసిన అభివ ృద్ధిని చూపిస్తూ, బి. ఆర్. ఎస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు గ్రామానికి నూతన గ్రామపంచాయతీ ,సిసి రోడ్లు,డ్రైనేజీలు,గ్రామ అభివ ృద్ధికి క ృషి చేసిన ఈశ్వర్ అన్నకి క ృతజ్ఞతగా రానున్న ఎన్నికలలో బి. ఆర్. ఎస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో బి. ఆర్. ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తారని ఆశిస్తున్నాను. ఇట్టి కార్యక్రమంలో కోరుకంటి రాజేశ్వరరావు,బోల్లవేణి మల్లయ్య,ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి,కరుణాకర్ రావు,భాస్కర్ రెడ్డి,తిరుపతి నాయక్, ఇనుగండ్ల కరుణాకర్ రెడ్డి, ఉప్పలంచ లక్ష్మణ్,ముద్ద%శీ% మల్లేశం,రాచకొండ ఆనందం,మడిగల తిరుపతి,నాగుల రాజశేఖర్ గౌడ్,కాసెట్టి వీరేశం,వెల్మ సత్యనారాయణ రెడ్డి, గోలి సంజీవరెడ్డి,విజయ్ యాదవ్,అంజిరెడ్డి,చిలుక రాజిరెడ్డి,కిష్టయ్య,లక్ష్మణ్, మల్లవ్వ,లచ్చువ్వ,వజ్రవ్వ, లలిత,బి. ఆర్. ఎస్ పార్టీ నాయకులు,గ్రామ బి. ఆర్. ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# నిజాం పాలనకు చరమగీతం పాడిన రోజు

ముమ్మాటికీ ఇది తెలంగాణ విమోచన దినోత్సవమే కరణం ప్రహ్లాద్ రావు.
కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

కుల్కచర్ల మండల బిజెపి కార్యాలయంలో మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు నిర్వహించి,జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు కరణం ప్రహ్లాద్ రావు పాల్గొనడం జరిగింది.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకుశ వ్యతిరేక పాలనలో నాడు తెలంగాణ ప్రజలు చిత్రహింసలకు లోనైతున్న తరుణంలో నాటి హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ పోలో ద్వారా మిలటరీ సైన్యాన్ని పంపి,నిజాం ప్రభుత్వ పాలనకు చరమ గీతం పాడి స్వాతంత్రాన్ని సాధించడం జరిగిందని అన్నారు.కానీ నాడు బారసా,నేడు కాంగ్రెస్ ప్రభుత్వాలు అధికారంలో ఉన్న అధికారికంగా విమోచన దినోత్సవం జరపడానికి జంకుతున్నారు.ఇది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచినట్లే విమోచన దినోత్సవాన్ని వేరే పేర్లు మార్చి చెప్పడం సిగ్గుచేటు అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఘనపురం వెంకటయ్య,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి అంజిలయ్య,జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు సౌమ్య వెంకట్ రెడ్డి,దిశా కమిటీ మెంబర్ జానకిరామ్,బుంగి హరిక ృష?,గాదే మహిపాల్,చంద్ర లింగం,కమ్మరి మోనాచారి,సందని బిచ్చయ్య,వీరా రెడ్డి,సురేష్, రాంపూర్ రామక ృష?,మండల ప్రధాన కార్యదర్శులు హన్మంతు, పోమాల నరేష్,వెంకటేష్,ఓబీసీ మోర్చా అధ్యక్షులు మహేష్, గిరిజన మోర్చా అధ్యక్షులు మహేష్,ఉపాధ్యక్షులు కొండా అంజి,రాజు,బీజేవైఎం కన్వీనర్ గడుసు మహిపాల్,బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మెకానిక్స్ ఐక్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలి

పట్టణ టూ వీలర్ మెకానిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్
ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట :



మెకానిక్స్ ఐక్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకుంటూ అసోసియేషన్ బలోపేతానికి క ృషి చేయాలని సూర్యాపేట పట్టణ టూ వీలర్ మెకానిక్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.బుధవారం జిల్లా కేంద్రంలోని విఘ్నేశ్వర ఫంక్షన్ హాల్ లో సంఘ నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ సీనియర్ల సలహాలు తీసుకొని మెకానిక్స్ సంక్షేమానికి క ృషి చేస్తామన్నారు.మెకానిక్ లకు ఎలాంటి సమస్యలు వచ్చినా అసోసియేషన్ తరుపున ఆదుకుంటామన్నారు.చనిపోయిన మెకానిక్ కుటుంబాలకు రూ.10 లక్షలు అందించేలా ఇన్సూరెన్స్ పాలసీని ఏర్పాటు చేయడంతో పాటు అందరికి అండగా ఉంటామన్నారు. అంతకుముందు సంఘ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బండి శ్రీనివాస్ గౌడ్,ఉపాధ్యక్షులుగా శ్రీకాంత్, యమహ చారి,ప్రధాన కార్యదర్శిగా పర్వతం మహేష్ నాయుడు, కోశాధికారిగా ప్రగాడ సుదర్శన్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా విజేత రాజు, జాయింట్ సెక్రటరీలుగా పి.మధు, సోమేష్, జాయింట్ కోశాధికారిగా ఎస్ఎల్ఎన్.గిరి, రాంబాబు, గౌరవ అధ్యక్షులుగా బత్తిని వెంకటేష్ గౌడ్,ఎండి.యూసఫ్, టీవీఎస్ నరసింహా, శ్యామ్, లింగారెడ్డి,గౌరవ సలహాదారులుగా మస్తాన్, మూర్తి, నరేందర్,నగేష్, అంజన్న,కార్యవర్గ సభ్యులుగా సందీప్, యాకూబ్, సలీమ్, రవిందర్, వెంకటేష్, భవిత రాజు, ప్రమోద్, రాజు, బొడ్డు మధు, వేణు, వరుణ్, భాస్కర్, శంకర్, శ్రీను, సైదులు, సతీష్ ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో హిరో, టీవీఎస్ కంపెనీల డీలర్లు రాచర్ల కమలాకర్, నాగేశ్వరరావు, బైక్ మెకానిక్స్ పాల్గొన్నారు.



# మహేశ్వరం మండల కేంద్రంలో. ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

మార్కెట్ కమిటీ చైర్మన్ క ృష? నాయక్, వైస్ చైర్మన్ చాకలి యాదయ్య
(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 17:)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం సందరరేగా జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ క ృష? నాయక్ వైస్ చైర్మన్ యాదయ్య తో పాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ యాదయ్య వెంకటరెడ్డి పాండురంగారెడ్డి ప్రశాంత్ కుమార్ విష?వర్ధన్ రెడ్డి సురేందర్ యుగేందర్ గౌడ్ పుష్ప దర్శన్ జావిద్ బిక్షపతి ఏఎంసీ సెక్రటరీ సుజాత ఏడిఏ సుధారాణి ఎం ఏ ఓ నాగమణి తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు



# విద్యార్థి సమస్యలపై యుద్ధభేరి

ఉస్మానియా కళాశాలలో టీఎస్సఎస్సో వాల్ పోస్టర్ విడుదల ప్రజా గొంతుక.

హైదరాబాద్ : విద్యార్థి సమస్యలపై యుద్ధభేరి మోగించేందుకు తెలంగాణ సోషల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందరరేగా రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్, అధికార ప్రతినిధి రమేష్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థి సమస్యలు రోజురోజుకీ మరింత తీవ్రమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలు, కళాశాలలు కేవలం బోర్డుల మీదే నిలబడి ఉన్నాయే తప్ప నేలమీద మాత్రం మౌలిక వసతుల లేమితో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రతి మండలంలో నియమిత విద్యాధికారి నియామకం జరగాలని డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలలు భవనాల కొరతతో నడుస్తున్నాయని, ఇంగ్లీషు మాధ్యమం పేరుతో సీబీఎస్ఈ స్థాయి విద్య అందిస్తామన్నది కేవలం మాటల్లోనే నిలిచిపోయిందని ఎద్దేవా చేశారు. విద్యార్థులకు సరైన బస్సు సౌకర్యం లేక చదువుకు అంతరాయం కలుగుతోందని, బడులలో ఉపాధ్యాయుల కొరత విద్యా నాణ్యతను దెబ్బతీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం, అధికారులు ఆటలాడటాన్ని సహించబోమని, సమస్యలు తక్షణమే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.



# ఘనంగా విశ్వకర్మజయంతివేడుకలు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట :

జిల్లా కేంద్రంలోని స్వర?కారుల వీధిలో విశ్వకర్మ జయంతి సందరరేగా విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవంను పట్టణ స్వర?కార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందరరేగా పట్టణ స్వర?కారుల సంఘం అధ్యక్షులు పరిపూరా?చారి మాట్లాడుతూ విరాట్ విశ్వకర్మ అనునిత్యం పూజ్యనీయుడని అన్నారు. చేతి వ ృత్తుల వారికి ఆదిదేవుడిగా విశ్వకర్మ పూజలు అందుకుంటున్నారని అన్నారు విశ్వకర్మ జయంతి ఉత్సవాలను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వరుసగా మూడో ఏడాది స్వామి వారి విగ్రహం ఏర్పాటు చేసి పూజించినట్లు తెలిపారు.ప్రత్యేక పూజలు, హోమం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించామన్నారు.పట్టణ బులియన్ అసోసియేషన్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు అంతటి విజయ్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మన్నెం సింహాద్రి యాదవ్, కోశాధికారి బూర్లె మధుసూదన్, స్వర?కారుల సంఘ జిల్లా అధ్యక్షులు తొగిటి మురళి, పట్టణ సంఘం ఉపాధ్యక్షులు దామోదరచారి, ప్రధాన కార్యదర్శి నారాయణదాసు నరసింహచారి, కోశాధికారి గుంటూరు శంకర్, నాయకులు నారాయణదాసు రమాచారి, బాణాల శ్రీనివాస్, అనుముల బ్రహ్మచారి,పిన్నం శ్రీను, వజ్రాల వజ్రాల శ్రీనివాస్, రాగి భాస్కర్, కందుకూరి రమేష్, అనంత్, సత్తిబాబు, వరాలు తదితరులు పాల్గొన్నారు



# విద్యార్డులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

నర్సిరెడ్డి సబ్ ఇన్స్పెక్టర్ చౌటుప్పల్ ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

నోట్ బుక్స్ పంపిణీ ఎస్ ఆర్ లేబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ జై కేసారం యాజమాన్యం వారు ప్రాథమిక పాఠశాల జై కేసారం స్కూలు విద్యార్థులకు అవసరమైన స్టేషనరీ డ్రాయింగ్ బుక్స్ డిక్షనరీలు కాపీ రైటింగ్ బుక్స్ మరియు డైరీలు ఆట వస్తువులు చెస్ బోస్ రింగ్ బాల్స్ వాలీబాల్స్ వివిధ రకాల ఆట వస్తువులు చౌటుప్పల్ పోలీస్ ఎస్ఐలు నర్సిరెడ్డి అజయ్ భార్గవ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ లాబరేటరీ కంపెనీ మేనేజర్ శ్రీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామస్తుల కోరిక మేరకు గత 13 సంవత్సరాల నుండి విద్యా వాలంటీర్ల నియమిస్తూ వారికి వేతన భత్యాలు చెల్లిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సబ్ ఇన్స్పెక్టర్ నర్సిరెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర ఎంతో ఉంటుందని అన్నారు. పాఠశాల అభివ ృద్ధికి తమ వంతు క ృషి చేస్తున్న ఎస్ ఆర్ లాబరేటరీ కంపెనీ యాజమాన్యాన్ని అభినందించారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ కంపెనీ మేనేజర్ వెంకటేశ్వరరావు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె శ్రీనివాస్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏకే రమాదేవి ఉపాధ్యాయులు జీ వెంకటేశం ఎమ్సీ చైర్మన్ దీప మాజీ సర్పంచ్ కొర్పూరు సైదులు గ్రామ ప్రజలు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా:

ప్రజా గొంతుక పర్వతగిరి చిరంజీవి8106134305 రిపోర్టర్



వర్ధన్నపేట, రాయపర్తీ, పర్వతగిరి మండలాలలో ఘనంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు...బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రాయపర్తి మండల కేంద్రంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి రక్తదానం చేసిన పలువురు యువకులు...పేదలకు పండ్ల పంపిణీ, మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన పార్టీ శ్రేణులు...

# మరణించిన తల్లి ఆత్మ శాంతి కోసం విద్యార్థులకు అతిధి భోజనం

మరియు భోజనం స్టీల్ ప్లేట్ల పంపిణీ కార్యక్రమం. ప్రజా గొంతుక వర్ధన్నపేట



ఇటీవలే స్వర్గస్తులైన ఇల్లంద గ్రామానికి చెందిన తక్కలపల్లి వనదేవత గారి జ్ఞాపకార్థం వారి కుమారుడు దయాకర్ రావు ఇల్లందలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు అతిధి భోజనం ఏర్పాటు మరియు స్టీల్ ప్లేట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు , స్థానిక మాజీ సర్పంచులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వీర తెలంగాణ పోరాట సూర్తితో మతోన్వాదానికి వ్యతిరేకంగా పోరాడుతాం

ఎండి జహంగీర్, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందరరేగా భువనగిరి నుండి బస్సు యాత్ర చౌటుప్పలకు విచ్చేసి చాకలి ఐలమ్మ, కామ్రేడ్ ధర్మ బిక్షం విగ్రహాలకు పూలమాల వేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎండి జహంగీర్ విచ్చేసి మాట్లాడుతూ, స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని హిందూ ముస్లింల మధ్యన జరిగిన మత ఘర్షణగా చిత్రీకరించడానికి మతోన్మాద బిజెపి ప్రయత్నిస్తుందని అన్నారు. ఆనాడు నైజం నవాబు కాలంలో తెలంగాణ పల్లెల్లో భూస్వాములు, జాగిర్దారులు, జమీందారులు, దోపిడీ లు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం అన్ని వర్గాల ప్రజలను కులాం మతాలకు అతీతంగా సాయుధ రైతాంగ పోరాటాలు నిర్వహించిన చరిత్ర కమ్యూనిస్టులకు ఉందని అన్నారు.



# భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందరరేగా.. మహేశ్వరంలో 75 మంది యువకులు రక్తదానం

మహేశ్వరం మండల్ అధ్యక్షులు యాదేశ్ ఆధ్వర్యంలో.. రక్తదాన శిబిరాలు ఏర్పాటు
(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 17:)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలో.. మహేశ్వరం మండల అధ్యక్షులు యాదేశ్ మాట్లాడుతూ...భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినన్ని పురస్కరించుకొని మహేశ్వరం మండలం లో మహా రక్త దాన శిబిరన్ని బీజేపీ మండల అధ్యక్షులు యదేశ్ , యువమోర్చ మండల అధ్యక్షులు శ్రవణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకోవడం జరిగింది..విశ్వ వేదికపై భారత గౌరవాన్ని నూతన శిఖరాలకు చేర్చిన నేత ప్రతి భారతీయుని గుండెల్లో ఆశ, విశ్వాసం నింపిన నాయకుడు, మన ప్రధాని నరేంద్ర మోదీ , జన్మదినం సందర్బంగా అతి ఘనంగా రక్త దాన శిబిరన్ని అతి ఘనంగా నిర్వహించడం జరిగింది.75 వ జయంతి ని పురస్కరించుకొని 75 మంది యువకులు రక్తదానం ఇవ్వడం జరిగింది..

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం18 సెప్టెంబర్ 2025

# చిల్వకోడూరు సి యం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ

గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 17 ప్రజా గొంతుక న్యూస్




చిల్వకోడూరు గ్రామ పంచాయతీ ఆవరణలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైనటువంటి చెక్కులను 6 మంది లబ్ధిదారులకు (2,40,500/-) రెండు లక్షల నలభై వేల ఐదు వందల రూపాయలు పంపిణీ చేయడం జరిగింది.ఇట్టి చెక్కులు మంజూరు చేపించినటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండి బుజ్జన్న. మాజీ ఎంపీటీసీ దాసరి తిరుపతి. గౌడ్ పాక్స్ డైరెక్టర్ జంగం నాగయ్య. నక్క కొమురయ్య.మాజీ సర్పంచ్ దాసరి నారాయణ.మార్కెట్ కమిటీ డైరెక్టర్ నక్క రాజయ్య.కాంగ్రెస్ పార్టీ మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎం డి మజ్జు.యూత్ ప్రెసిడెంట్ అల్లాడి వేణు.ఎస్ కె ఫక్రుద్దీన్. నడిపి గంగయ్య.చొప్పదండి చంద్రయ్య.భూస రాజేందర్. కడ మొగిలి.ఎదుల గంగన్న.పోగుల మల్లయ్య.తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఆధ్వర్యంలో ప్రజాపాలన దినోత్సవం వేడుకలు :

సత్తుపల్లి సెప్టెంబర్ 17, ప్రజా గొంతుక న్యూస్ :






సత్తుపల్లి మార్కెట్ కమిటీ కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ వేడుకలు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించి సాయుధ పోరాటం లో అమరులైన వారికి నివాళులు అర్పించిన మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు.తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా, వ్యవసాయ మార్కెటింగ్ చైర్మన్ ఆనందబాబు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు, తెలియజేశారు., తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని, తెలంగాణ బానిస సంకెళ్లు తెంచిన చారిత్రాత్మక ఘట్టం 1948 సెప్టెంబర్ 17న ఆవిష్కృతమైందని రాచరిక పాలన అంతమై దొరల దాష్టికం అంతమైన సందర్భే భారత వనిలో విలీనంతో మొదలైన, ప్రజాస్వామిక ప్రస్థానం నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా సామాన్యులే సాయుధులై తిరగబడ్డ రోజు, నిజాం పాలనకు చరమగీతం పాడిన రోజు, రజాకార్ల మూకలను అణిచివేసిన తెలంగాణ సాధించిన రోజు అని తెలియజేశారు.




# అధికారములో ఉన్న రెండు పార్టీలు విమోచన దినోత్సవాన్ని పట్టించుకోలేదు.బిజెపి టౌన్ ప్రెసిడెంట్ ధన్ సింగ్

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్

మంచిర్యాల జిల్లా రామకృషా?పూర్ బుధవారం సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని.బిజెపి పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు ఠాకూర్ ధన్ సింగ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులకు తో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించినారు అనంతరం. మాట్లాడుతూ భారతదేశానికి 1947 ఆగస్టు 15 తర్వాత 13 నెలలకు 1948 సెప్టెంబర్ 17న భారత సైన్యం హైదరాబాదులో రాష్ట్రాన్ని, నిజాం నవాబు లొంగుబాటు ప్రకటించిన తరువాత తెలంగాణను భారతదేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విలీనం చేశారు .తెరాస అధికారంలో ఉన్న పది సంవత్సరాలు తెలంగాణ విరోచది దినోత్సవాన్ని పట్టించుకోలేదు, ప్రస్తుతం ఇప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వం, ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఆవిరవే దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించాలని పట్టణ అధ్యక్షులు ఠాకూర్ ధన్ సింగ్ డిమాండ్ చేశారు సీనియర్ నాయకులు ఆరుమాళ్ళ పోశం సూపర్ బజార్ చౌరస్తాలో జాతీయ జెండాను ఎగురవేశారు పట్టణ ప్రధాన కార్యదర్శులు కళాధర్ రెడ్డి తోట పద్మ జిల్లా కౌన్సిల్ మెంబర్ వైద్య శ్రీనివాస్ పాకాల శ్రీలత వైద్య ధనలక్ష్మి దేవేందర్ ఉరుసు నరసయ్య తదితరులు పాల్గొన్నారు

# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మార్కెట్ చైర్మన్ బిఎస్.ఆంజనేయులు. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి




ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత వైద్య శిబిరం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని మండల పార్టీ అధ్యక్షులు,మార్కెట్ చైర్మన్ బిఎస్.ఆంజనేయులు ముదిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిగి ప్రజల ఆపద్బాంధవుడు రామ్మోహన్ రెడ్డి నేడు ఉదయం 11ఃౕ00 గంటలకు పరిగి ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడును కాబట్టి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న మహిళలు, వృద్ధులు,వికలాంగులు సకాలంలో వచ్చి అనుభవమైన డాక్టర్స్ తో ఉచిత చికిత్స చేయించుకోవాలని సూచించారు.

# మెగా రక్తదానశిబిరంవిజయవంతం

భారత ప్రధాని నరేంద్ర మోడీ 75 వ జన్మదినం సందర్భంగా 96 యూనిట్ల రక్త సేకరణఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు..ప్రజాగొంతుక. కామారెడ్డి న్యూస్. ప్రతినిధి. కరుణాకర్







కామారెడ్డి జిల్లా కేంద్రంలో జీవనజ్యోతి సేవా సంఘం, కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ల సంయుక్త ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదినాన్ని పురస్కరించుకొని కామారెడ్డి బ్లడ్ సెంటర్లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 96 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ లు తెలియజేశారు.




# తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం చౌటుప్పల్ నందు మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకొవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,మండల వ్యవసాయ అధికారి నాగరాజు,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులు వీరమల్ల సత్తయ్య,మొగుదాల రమేష్,ప్రజా ప్రతినిధులు మార్కెట్ కమిటి కార్యదర్శి రవీందర్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సిరిగిరి మురళి కూతురు వివాహంలో నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వెన్నం శ్రీనివాస్ రెడ్డి

వనపర్తి జిల్లా ప్రజా గొంతుక సెప్టెంబర్ 17







మహబూబ్నగర్ జిల్లా గ్రామం డిటీపెల్లి లో సిరిగిరి మురళి కూతురు వివాహంలో నూతన వధూవరులను ఆశీర్వాదం దించడానికి ముఖ్య అతిథులుగా మహబూబ్నగర్ ఎమ్మెల్యే వెన్నం శ్రీనివాస్ రెడ్డి మరియు బేడ బుడగ జంగాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు కోడిగంటి నరసింహ రాష్ట్ర అధ్యక్షులు కడుమంచి సహదేవుడు మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ వెంకటేష్ రాష్ట్ర యూత్ అధ్యక్షులు కడుమంచి చెన్నయ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బయలుపాటి బన్నీ కుమార్ రాష్ట్ర కార్యదర్శి సిరిగిరి శివ బాల నరసయ్య సిరిగిరి నాగరాజు హక్కుల పోరాట సమితి బృందం అందరూ పాల్గొని నూతన వధూవరులను అక్షంతలతో ఆశీర్వదించడం జరిగింది. అక్కడి నుంచి నేరుగా మహబూబ్నగర్ మోతి నగర్ సిరిగిరి విజయ్ సమ్మక్క సారక్క దేవతల దర్శనం చేసుకొని సిరిగిరి విజయ్ ఇంటిదగ్గరపూజా కార్యక్రమం చేయడం జరిగింది. కార్యక్రమంలో పెద్దలు కోడిగంటి నరసింహ జాతీయ అధ్యక్షులు మరియు హక్కుల పోరాట సమితి బృందం పెద్ద ఎత్తున పాల్గొని సిరిగిరి విజయ్ ని అమ్మవారు సమ్మక్క సారక్క ఆశీస్సులు వారి కుటుంబానికి ఎల్లవేళలా ఆయుష్ ఆరోగ్యాలని అష్ట ఐశ్వర్యాలను అంచలంచలుగా ఎదిగించాలని దీవెనలు ఎదిగించాలని కోరుతూ జై జై బుడగ జంగం




# రాష్ట్రస్థాయి ఫోటోఎక్స్ పోకు రావాలని కేఎల్ఆర్ కు ఆహ్వానం

మామిడిపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీతో భేటీబ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి: లక్ష్మారెడ్డి (ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 17:)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ లో కేఎల్ఆర్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ఫోటో, వీడియా గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరగనున్న హైదరాబాద్ ఫోటోట్రేడ్ ఎక్స్ పోకు ముఖ్య అతిథిగా రావాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని ఆహ్వానించారు. తుక్కుగూడ కార్యాలయంలో... హైదరాబాద్ ఫోటో ఎక్స్ పో రాష్ట్ర సదస్సు పోస్టర్ ను కేఎల్ఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఫోటో, వీడియా గ్రాఫర్స్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని అన్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 17 ప్రజా గొంతుక న్యూస్

గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లి గ్రామంలో రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చెక్కులు మంజూరు చేపించినటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్ కి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పురపాటు రాజిరెడ్డిమాజీ సర్పంచ్ శనిగారపు మల్లేశం మాజీ ఎంపీటీసీ లంబ లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ మండల్ నాయకులు కిష్టం పేట్ రమేష్ రెడ్డి.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాజిరెడ్డి తిరుపతి రెడ్డి. రామ్ రెడ్డి .పొన్నం రాజలింగు. నాగుల దేవేందర్ .లక్ష్మీనారాయణ. గడ్డం మల్లయ్య .తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సీతారామచంద్ర స్వామి వారి మాస కళ్యాణం

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట :



జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీవేదాంత భజన మందిరంలో బుధవారం సీతారామచంద్ర స్వామి వారికి ప్రత్యేక పంచామృత అభిషేకంతో పాటు మాస కళ్యాణంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మందిర అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వర రావు, మందిర ప్రధాన అర్చకులు ధరూరీ సింగరాచార్యులు మాట్లాడుతూ పునర్వసు నక్షత్రం సందర్భంగా ప్రతి నెల స్వామి వారి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక అభిషేకంతో పాటు కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళ్యాణం అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాదం అందించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ధరూరి రాఘవాచార్యులు,మందిర కార్యదర్శి నకిరికంటి నాగరాజు, కోశాధికారి సోమా అశోక్, ఈగ వెంకటేశ్వర్లు, సోమా సుమన్, వీరవెల్లి రామ్మూర్తి, సోమా ధనుంజయ్, శీలా శంకర్, చిత్తలూరి శ్రీధర్ ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## " స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం "

ప్రజా గొంతుక. కామారెడ్డి న్యూస్. ప్రతినిధి. కరుణాకర్






స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా ఈరోజు కామారెడ్డి జిల్లాలోని సామాజిక ఆరోగ్య కేంద్రం దోమకొండలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది . దేశవ్యాప్తంగా స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు మధ్యప్రదేశ్ రాష్ట్రం నుంచి వర్చువల్ గా ప్రారంభించడం జరిగింది ఈ ఇట్టి వర్చువల్ ఆవిష్కరణ కార్యక్రమంలోజిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ జిల్లా ఉప వైద్య మరి ఆరోగ్య శాఖ అధికారి, డాక్టర్ ప్రభు కిరణ్ ,ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శిరీష, డాక్టర్ రాధిక, డాక్టర్ అనురాధ ,జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ విజయక్ష్మి, దోమకొండ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, ఇతర వైద్యాధికారులు ,వైద్య సిబ్బంది దోమకొండ డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. ఆఫీస్ సిబ్బంది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.



## స్వచ్ఛతే హీ సేవ' కార్యక్రమం ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 17/కొత్తగూడెం:

ఏరియాలోని సింగరేణి సంస్థలో ఈరోజు 'స్వచ్ఛతే హీ సేవ' కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం ప్రకటించింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు హాజరయ్యారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు, సింగరేణి సంస్థ సి అండ్ ఎండీ శ్రీ ఎన్. బలరాం ఇచ్చిన పిలుపుతో సింగరేణి వ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణానికి తీవ్ర ముప్పు వాటిల్లుతుందని, ప్లాస్టిక్ వల్ల భూమి, నీరు కలుషితం అవుతాయని జిఎం షాలేం రాజు ఆందోళన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్‌కు బదులుగా బట్ట మరియు జనపనారతో తయారు చేసిన బ్యాగులను వాడాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా, కొత్తగూడెం ఏరియాలోని అన్ని గనులు, డిస్పెన్సరీలు, డిపార్ట్‌మెంట్లు, ఆఫీసులలో స్వచ్ఛతా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం జిఎం ఎం. షాలేం రాజుతో పాటు అధికారులు, సిబ్బంది అందరూ 'స్వచ్ఛతే హీ సేవ' ప్రతిజ్ఞ చేసి, జిఎం కార్యాలయ ఆవరణను శుభ్రం చేసి పరిసరాలను పరిశుభ్రపరిచే కార్యక్రమంలో భాగమయ్యారు.



## ఘనంగా విశ్వకర్మ భగవాన్ యజ్ఞ జయంతి మహోత్సవం

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి యజ్ఞ మహోత్సవం సందరరేగా సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ఆవరణంలో బీసీ వెలేొర్ ఆఫీసు నందు జరిగిన విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా వెనుకబడిన తరగతి అధికారి నర్సింలు పర్యవేక్షణలో సూర్యాపేట జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం జిల్లా అధ్యక్షులు పోతుగంటి వీరాచారి పాల్గొని సభాధ్యక్షులుగా యజ్ఞ మహోత్సవ కార్యక్రమంలో విశ్వ కర్మ భగవాన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా జయంతి యజ్ఞ మహోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంచభూతాలైన గాలి నీరు నక్షత్రాలు సకల చర చరా జీవులు భూమిపై అవతరించక ముందే విశ్వకర్మ భగవానుడు స్వయంభుగా అవతరించాడని ఆయన విశ్వంలోని అన్ని వృత్తిదారులకు ఆది గురువు విశ్వకర్మ భగవానుడు అని కొనియాడారు. ఈ సందరరేగా బాణాల లక్ష్మణ చారి, అబ్బోజు సతీష్ కుమార్ చారి వేదమంత్రాలతో యజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలోమహిళా అధ్యక్షురాలు పూసోజు పద్మ, కార్యదర్శి కూరెళ్ల మనోహరా చారి, కోశాధికారి కేశవరపు కిరణ్ ఉపాధ్యక్షులు కాశి నాగర్జున చారి, జనగా%శీ% వీరాచారి, విశ్రాంత తాసిల్దార్ శ్రీపాద భాస్కరాచారి, మాజీ కౌన్సిలర్ బండపల్లి పాండురంగ చారి, పోలోజు రామాచారి కత్తు రోజు వెంకటాచారి, బెజ్జంకి ఉపేంద్ర చారి, పూసోజు సోమాచారి సైదాచారి,ర అతిథిగా టీఎన్జీవోస్ కార్యదర్శి దున్న శ్యామ్, సహాయ కార్యదర్శి డాక్టర్ గోపాల, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారులు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## మోదీ 75వ యేట 75 మంది రక్తదాతలు కేశంపేట్‌లో విశేషం.

మోదీ 75వ జన్మదినోత్సవం సందరరేగా కేశంపేట్‌లో రక్తదాన శిబిరం రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి
(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 17:)




కేశంపేట్ మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75వ జన్మదినోత్సవం సందరరేగా రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కర్రెడ్ల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ,మోదీ 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందరరేగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందరరేలో 75 మంది రక్తదానం చేయడం ద్వారా ప్రత్యేకతను చాటారు.మండలంలోని అన్నివర్గాలవారు రక్తదానంలో పాల్గొని,దాన్ని మోదీకి అంకితం చేశారు.అదేవిధంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ:-తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం జరపకపోవడం విడ్డూరమని,అయితే కేంద్ర ప్రభుత్వం జరపడం సంతోషకరమని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హోంశాఖ తన వద్ద ఉంచుకుని కూడా పోలీస్ స్టేషన్లలో జాతీయ పతాకాన్ని ఎగరేయకపోవడం విచిత్రమని విమర్శించారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ నాటి నిజాం పాలన ముగిసిన చారిత్రక ఘట్టాన్ని గుర్తు చేస్తూ,ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం3వమహాసభవిజయవంతం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం సమాజ అభివృద్ధికి దోహదపడేలా ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాలు నిర్మితం కావాలి శాస్త్రీయ విద్యా విధానం కొరకు ఉద్యమించాలి.కొత్తగూడెం పట్టణంలోని ఉర్దూఘర్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి.డి.ఎస్.యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 3వ మహాసభ రెండవ రోజు ప్రతినిధుల సభ ముందుగా పి.డి.ఎస్.యూ బిగి పిడికిలి జెండా ను జిల్లా నాయకుడు డి.అరుణ్ ఎగురవేశారు.అనంతరం సభ ప్రారంభ ఉపన్యాసం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు గుగులోత్ హరిలాల్ చేసారు.సమాజ ప్రగతి ప్రశ్నలోనే దాగుందని, ఆ ప్రశ్నించేతత్వం విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలని, ఆ సందరరేలోనే జరిగే ఉద్యమాలు సమాజ అభివృద్ధికి తోడ్పాటు అందించేలా ఉండాలని, అందుకు నాయకత్వం వహించే ఆలోచనలు విద్యార్థి దశలోనే అలవరుస్తాయని.ప్రపంచీకరణ లో భాగంగా విద్య వ్యాపార సరుకుగా మారి మానవ విలువలను కోల్పోతుందని ఈ సందరరేలోనే శాస్త్రీయ విద్య విధానం కొరకు విద్యార్థులు సంఘటితమై ఉద్యమించాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు.



## అర్హులైన రైతులందరికి సకాలంలో రుణాలు మంజూరు చేయాలి

ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్ బుధవారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్ వాన్ ఆధ్వర్యంలో జరిగిన బ్యాంకర్ల సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన అందరికీ సకాలంలో పంట రుణాలు మంజూరు చేయవలసిందిగా ఆదేశించారు పోడు భూములకు కూడా పంట రుణాలను అందజేయాలని బ్యాంకర్లకు ఆదేశించారు వరదల వల్ల దెబ్బతిన్న ఎం ఎస్ ఎం ఈ యూనిట్లకు రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు %ణఖీీ% ప్రవేశపెట్టిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని 17 సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్,2025 వరకు జరిగే క్యాంపెయిన్ కలెక్టర్ గారి ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించి పెద్ద ఎత్తున ప్రజలకు అవగాహన కల్పించి భాగస్వాములను చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎల్డీఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ జూన్ త్రైమాసికంలో పంట రుణాలు స్వల్పకాలిక రుణాలు %ఎంఎవ% రుణాలు సకాలంలో అందజేశామని ఉద్దేశించిన లక్ష్యాలను సాధించామని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ చందర్ నాయక్, డిఆర్డిఏ పిడి సురేందర్, ఆర్బిఐ ఎజిఎం రాములు, నాబార్డ్ డీడీఎం ప్రవీణ్, బ్యాంకర్లు మరియు జిల్లా అధికారులు పాల్గొనడం జరిగింది

## వీర బైరాన్ పల్లి అమరుల త్యాగాలు వెలకట్టలేనివి. డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బాకీ చంద్ర భాను

(ప్రజా గొంతుక.రిపోర్టర్.బాలకృష?) సెప్టెంబర్:17:: దూల్మిట్ట న్యూస్::



వీరభైరాన్ పల్లి గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట విముక్తి కోసం పోరాడి 119 మంది అమరులైన వారిని జ్ఞాపకం చేసుకుంటూ, బుధవారం నాడు డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా శాఖ వారు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందరరేగా జిల్లా ఉపాధ్యక్షుడు బాకీ చంద్ర భాను మాట్లాడుతు, నిజాం నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట కమిటీ, ప్రజల యొక్క హక్కుల కొరకై నిరంతరం ప్రజలను చైతన్యం చేస్తూ, వెట్టి చాకిరిని విముక్తి చేయాలనేటువంటి భావజాలంతో, పేద ప్రజలకు బడా భూస్వాముల నుండి అన్యాక్రాంతమైన భూమిని పంపకం చేస్తూ, ప్రజల్లో చైతన్యాన్ని చేస్తున్నటువంటి వారిని తెలంగాణ రైతాంగ పోరాట ఉద్యమాన్ని నీరు కార్చాలని బైరాన్ పల్లిలో వారి యొక్క అమానుష కృత్యాలను చాటిచేపుతూ 119 మంది వీరులను హతమార్చారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ యువత పేద ప్రజల పక్షాన నిలబడి సమ సమాజ చైతన్యానికి నాందిగా నిలవాల్సిన అవసరం ఉందని తెలిపారు. వారి త్యాగాలను ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మరియు మండల సంఘ బాధ్యులు రాములు నర్సింలు, మల్లేశం, వివిధ సంఘాల బాధ్యులు తిరుపతిరెడ్డి, నర్సింలు, ఇంద్రసేనారెడ్డి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## స్వస్థ్ నారీ మెగా వైద్య శిబిరం ప్రారంభించిన మంత్రి తుమ్మల

మూకమామిడి ఏకలవ్య దేశంలో ఆదర్శ పాఠశాలగా నిలవాలివిద్య సౌకర్యాల సమగ్రతతో ముకమామిడి ఏకలవ్య గండుగులపల్లి ఏకలవ్య పాఠశాలలో 8 కోట్ల అభివృద్ధి పనులుప్రజా గొంతుక సెప్టెంబర్ 17 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి





ములకలపల్లి మండలం లో మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ లో భాగంగా ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు.ఈ సందరరేగా మంత్రి తుమ్మల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులను సందర్శించి వారితో మాట్లాడారు.వారికి అందుతున్న వైద్య సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు.అనంతరం గిరిజన మహిళలతో కోయ భాషలో మాట్లాడుతూ,ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.ప్రభుత్వం నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను వినియోగించుకొని మహిళలు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని పిలుపునిచ్చారు

## ఓదెలలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండల కేంద్రంలో బుధవారం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పోలీస్ స్టేషన్ ఆవరణలో గ్రామపంచాయతీలు, ప్రభుత్వ శాఖలు కలిసి ఊరూరి ప్రజలు పాల్గొనేలా ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ప్రాంతీయ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ప్రభుత్వ పథకాల సద్వినియోగంపై అవగాహన పొందారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ధీరజ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతినిత్యం కృషి చేస్తున్నదని తెలిపారు. ప్రతి పౌరుడు తన హక్కులను తెలుసుకోవడమే కాకుండా విధులపైనా అవగాహన కలిగి ఉండాలి. ప్రజాపాలన దినోత్సవాలు శాసనసభ ప్రజల మధ్య వారధిలా నిలుస్తాయి అని అన్నారు. భూసంబంధిత సమస్యలు, ఆదాయ ధ్రువపత్రాలు, పెన్షన్లు, రేషన్ కార్డులు వంటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులను ఆదేశించామని వివరించారు. శానిటేషన్, నీటి వనరులు, పచ్చదనం వంటి అంశాల్లో ప్రజలే ముందుండి మార్పు తేవాలని పిలుపునిచ్చారు. ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం కీలకమని చెప్పారు. ప్రతి చిన్న ఫిర్యాదును సరైన స్థాయికి తీసుకెళ్లి పరిష్కారం చేయడం పోలీసులు లక్ష్యంగా పెట్టుకున్నారు. గ్రామ స్థాయి వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకునే దిశగా అవగాహన కలగాలి అన్నారు. ఇటీవల పెరుగుతున్న సైబర్ మోసాలపై జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఇంటి వారు పోలీసులు ఇచ్చే సూచనలను పాటించాలన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం18 సెప్టెంబర్ 2025

# పాఠశాలలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం



ప్రజా గొంతుక న్యూస్ రాయికల్17 సెప్టెంబర్ 1948 రోజున హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైన రోజు, తెలంగాణ ప్రజాపాల దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామాజీపేటలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గజ్జెల నరేందర్ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు లక్ష్మీకాంతం, రమేష్, విజయ్, రమ, కిరణ్, ప్రతాపరెడ్డి మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ విమోచదినం జరిపిన కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్ ,



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిశోర్ రామచంద్రపురం సెప్టెంబర్ 17, ఎందరో మహనీయుల త్యాగఫలం,రాచరికపు పాలన నుంచి విముక్తి పొంది భారత యూనియన్‌లో విలీనమైన తెలంగాణ,ఈరోజు అనగా సెప్టెంబర్ 17 శుభదినం రోజున జరుపుకుంటున్న ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా రామచంద్రాపురం డివిజన్ ఓల్డ్ రామచంద్రాపురం లో ఉన్న జిహెచ్ఎంసి కార్యాలయంలో డిప్యూటీ కమీషనర్ సురేష్ తో,మయూరి నగర్ లో ఉన్న మండల్ తహశీల్దార్ కార్యాలయంలో,గీత భూపాల్ రెడ్డి జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన జెండా వందన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రామచంద్రపురం కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్.అనంతరం కార్పొరేటర్ పటాన్చెరు నియోజకవర్గ ప్రజలందరికీ హార్దిక శు భాకాంక్షలు తెలియజేశారు.

# క్రీడలపర్తిగా మారనున్న విద్యాపర్తి "వనపర్తి"



వనపర్తి జిల్లా ప్రజా గొంతుక రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, క్రీడల శాఖ మాత్యులు వాకిటి శ్రీహరి కి కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే విద్యాపర్తిగా పేరెన్నిక గానున్న వనపర్తి జిల్లా కేంద్ర నికి రానున్న కాలంలో క్రీడలపర్తిగా గుర్తింపు పొందనుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.స్టేట్ ఎస్ ఏ టి జి చైర్మన్ శివసేన రెడ్డి, వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి సంయుక్త అభ్యర్థనకు స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వనపర్తి జిల్లా కేంద్రంలో స్పోర్ట్స్ స్కూల్ నిర్మాణానికి పరిపాలన అనుమతులు జారీ చేశారు.పట్టణంలోని శ్రీనివాసపురం శివారు 55వ సర్వేనెంబర్ లోని 25 ఎకరాలలో మొదటి విడత రూ. 57కోట్లతో నిర్మించే క్రీడ పాఠశాల వనపర్తి కీర్తి కిరీటం లో కలికితురాయిగా నిలిచిపోతుందన్నారు.ప్రస్తుతం ఈ పాఠశాలను తాత్కాలికంగా నర్సింగాయపల్లి పీజీ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ క్రీడా పాఠశాల మంజూరికి సహకరించిన , ఇంచార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ కి, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు కి, నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి కి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా ప్రధానమంత్రి జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక ప్రతినిధి/శాయంపేట (సెప్టెంబర్ 17 ):హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలు బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేసి, బానసంచా కాల్చారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాయరాకుల మొగిలి, మండల ప్రధాన కార్యదర్శులు భూతం తిరుపతి, మామిడి విజయ్, సీనియర్ నాయకులు, బూర ఈశ్వరయ్య, బాసని విద్యాసాగర్, గంగుల రమణారెడ్డి, గడ్డం రమేష్, ఉప్పు రాజు, మోత్కూరి సత్యనారాయణ, మంద సురేష్ యువ మోర్చా జిల్లా నాయకులు లాడే శివ, కొత్తపెల్లి శ్రీకాంత్,మండల ఉపాధ్యక్షులు, పోల్ మహేందర్, కోమటి రాజశేఖర్, మండల కార్యదర్శి, మేకల సుమన్, జొన్నత్తుల జీవన్ రెడ్డి, మండల కోశాధికారి, కుక్కల మహేష్, భూత్ అధ్యక్షులు,బాసాని నవీన్, పున్నం సాంబయ్య, కోడెపాక సంజీవరావు, గొండ శ్రీను, కొంగరి సుధాకర్, ఎర్ర తిరుపతిరెడ్డి,శివకుమార్, బత్తుల రవి, నూటంకి మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం లోని కలివేరు గ్రామం 81 వ బూత్ లో భారతీయ జనతా పార్టీ చర్ల మండల సీనియర్ నాయకులు దినసరపు తరుణ్ రెడ్డి ఆద్వర్యంలో జెండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా పాల్గొన్న భారతీయ జనతా పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షులు బిట్రగుంట క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఈ రోజు నిజాం నవాబుల నుండి స్వేచ్ఛా స్వాతంత్ర్యంను తెలంగాణ సాధించిన రోజని,భారత దేశానికి స్వాతంత్ర్యం 1947 ఆగష్టు 15 నాడు వస్తే,తెలంగాణ లో మాత్రం1948 సెప్టెంబరు 17 నాడు స్వాతంత్ర్యం వచ్చిందని, 1948 సెప్టెంబర్ 13 న భారత సైన్యం నాటి ఉక్కు మనిషి సర్ధార్ వల్లభాయ్ పటేల్ ఆద్వర్యం లో చేపట్టిన పోలీసు చర్య వల్ల హైదరాబాద్ సంస్థానదీశుడు నిజాంనవాబు సర్దార్ వల్లభాయి పటేల్ కి సెప్టెంబరు 17న లొంగిపోయి హైదరాబాదు సంస్థానాన్ని భారత దేశంలో విలీనం చేయడంతో తెలంగాణా స్వతంత్ర తెలంగాణా అయ్యిందని అన్నారు.ఈ పోరాటం లో జాతీయ కాంగ్రెసు వారు,కమ్యునిష్టులతో పాటు ఆర్య సమాజ్ వారు ఎవరి సిద్దాంతాలతో వారు నిజాం నవాబ్ తో పోరాటం చేసారని,ఈ ఉద్యమ కాలం లో నిజాం రజాకారుల అరాచకాల కు,ఆకృత్యాలకు వందలాదిమంది ప్రజలు ప్రాణ,మానాలు కోల్పోయారని,వేలాదిమంది క్షతగాత్రులు అయ్యారన్నారు. అలాంటి నిజాంకు వ్యతిరేకంగా ఉద్యమంలో పాల్గొన్న తెలంగాణ అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ 17 సెప్టెంబర్ ను నిర్వహించుకున్నప్పుడే అమరవీలకు నిజమైన శ్రద్ధాంజలి తెలిపినట్లని అన్నారు..అనంతరం మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ జన్మ దినోత్సవం సందర్భంగా మిఠాయిలు పంచడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి ఆలెం సమ్మయ్య,చిడెం జగన్మోహన రావు,సీనియర్ నాయకులు బత్తుల వెంకటే శ్వరరావు,శ్రీదర రామచంద్ర రావు,ఒబీసీ జిల్లా కార్యదర్శి గుమ్మల వేణు,మునిగేల రవి,బోడిక రాజు,కట్టం శివతదితరులు పాల్గొన్నారు.



# కాలనీల అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 17 (ప్రజాగొంతుక) : మాదాపూర్ డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. బుధవారం మాదాపూర్ డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీ వాసులు పలు సమస్యలు చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ తో కలిసి మ్మెల్యే గాంధీ కి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పదించిన ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీ పురోగతికి కృషి చేస్తానని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను, త్వరితగతిన పరిష్కరిస్తామని. త్వరలోనే అవసరమున్న చోట రోడ్లను, యుజిడి పైప్ లైన్ లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, డివిజన్ లోని ప్రతి కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఎమ్మెల్యే గాంధీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సాంబశివరావు, అంకారవు, అబ్దుల్ రహమాన్, రాములు యాదవ్, సత్యం, భుజంగం, అప్పలరాజు, ముక్తార్, నర్సింహ, కృష్ణ యాదవ్, రవి, భాస్కర్, మహేష్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ రాగం



శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 17 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి డివిజన్ ప్రశాంతి నగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సంబంధిత జిహెచ్ఎంసి అధికారులతో పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్ల నిర్మాణంలో ఎలాంటి రాజీ లేకుండా నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పాదచారులకు, ప్రజలకు ఇబ్బంది లేకుండా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకువచ్చేలా నిర్మాణ పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం డిఈ ఆనంద్, ఏఈ భాస్కర్, వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, అశోక్, సుభాష్, రాజేష్, కృష్ణ, రమేష్, కుమార్, నరసింహ, సాయి, పవన్ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.



# విశ్వకర్మ యజ్ఞమహోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ రాగం

శేరిలింగంపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 17 (ప్రజాగొంతుక): శేరిలింగంపల్లి డివిజన్ పాపిరెడ్డి కాలనీలోని శ్రీ గాయత్రీ విశ్వకర్మ శివాలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ విశ్వకర్మ యజ్ఞమహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ ఆవరణలో అసంపూర్తిగా ఉన్న కమిటీ హాల్ పనులను సంబంధిత అధికారులతో చర్చించి సాధ్యమైనంత త్వరలో ప్రారంభించి పూర్తిచేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గాయత్రి విశ్వకర్మ దేవాలయ కమిటీ అధ్యక్షురాలు రమాదేవి, గౌరవ అధ్యక్షులు రాజేశ్వర చారి, ఫౌండర్స్ రాజేష్ చారీ, బీష్మ చారీ, ఉపాధ్యక్షులు నరసింహ చారీ, ఆశా కుమారి, శ్రీకాంత్ చారీ, నాగాబ్రమ్మం, సలహాదారులు నాగేశ్వర్రావు, ప్రధాన కార్యదర్శి రాములు చారీ, సత్యనారాయణ, భరత్ కుమార్ చారీ, సాయికృష్ణ, కోటయ్య, కళ్యాణి, కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రజాపాలన





ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి ఇరుకుల్ల వీరేశంపేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుందని రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కోత్వాల్ సాహెబ్ అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలలో రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కోత్వాల్ సాహెబ్ ముఖ్య అతిథిగా పాల్గోన్నారు. బుధవారం ఉదయం ముఖ్య అతిథి పోలీసు గౌరవ వందనం స్వీకరించి ,జాతీయ పతాకావిష్కరణ చేసారు. అనంతరం ముఖ్య అతిథి తన సందేశాన్ని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏ. అన్నయ్య గౌడ్, అదనపు కలెక్టర్లు జె .అరుణశ్రీ, డి.వేణు, డి.సి.పి. కరుణాకర్, ఆర్.డి.ఓ. బి.గంగయ్య, కలెక్టరేట్ ఏ. ఓ. శ్రీనివాస్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## సెప్టెంబర్ 17 ను తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకా%శీ% లో చేర్చాలి

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణంలో బుధవారం.సీపీఐ పార్టీ ఆధ్వర్యం లో తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్వలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పాల్గొని పార్టీ కార్యాలయం లో జెండాను ఆవిష్కరించినారు పట్టణ కార్యదర్శి మిట్ట పెల్లి శ్రీనివాస్ రాజీవ్ చౌక్ లో జిల్లా కార్యవర్గ సభ్యులు ఇప్పకాయల లింగయ్య ఆర్కే వన్ లో జిల్లా సమితి సభ్యులు రామాలయంలో కాదండీ సాంబయ్య సూపర్ బజారు లోని జెండాను మిట్ట పెల్లి పౌలు రైల్వే స్టేషన్ లోని జెండాను మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి గాజుల మణెమ్మ ఆవిష్కరించినారుఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి ససభ్యులు మామిడి గోపి నాయకులు మదాసు శంకర్ కరుకూరి రాయలింగు మండల శ్రీనివాస్ మారపెల్లి రవి కుక్క దేవానంద్ బత్తుల మొగిలి కౌడగాని సాంబయ్య ఎగుడ మొండి శాతగోపం కిష్టయ్య ఎండి హుస్సేన్ వీరయ్య నకీర్తి ఆయిలయ్య తదితరులు పాల్గోన్నారు

## గురుదేవ్ విద్యాలయం విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడల కు ఎంపిక



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం భద్రాచలం లో నిర్వహించిన జోనల్ స్థాయి బాలుర ఖో-ఖో, కబడ్డీ , వాలీబాల్ క్రీడల్లో ఖో ఖో లోగురుదేవ్ విద్యాలయం, చర్ల కు చెందిన 9 వ తరగతి విద్యార్థి బి. అభినేష్ అండర్ 17 విభాగం,కె.ధీరజ్ వెంకట్ అండర్ 14 విభాగం లో ప్రతిభ కనబరచి జిల్లా స్థాయి క్రీడల కు ఎంపిక అయ్యారు. అలాగే 9వ తరగతి విద్యార్థి జి. ఆశిష్ తేజ కబడ్డీ లోనూ, 8వ తరగతి విద్యార్థి డి.కార్తికేయ వాలీబాల్ లోనూ ప్రతిభ కనబరచి జిల్లా స్థాయి క్రీడల కు ఎంపిక అయ్యారు.ఈ సందర్భంలో మండల విద్యాశాఖాధికారి పరిటాల వెంకట రమణ ప్రత్యేక అభినందనలుతెలియజేసారు.అలాగేపాఠశాలప్రధానోపాధ్యాయులు,అకడమిక్ కోఆర్డినేటర్స్,ఉపాధ్యాయులు మరియు నిర్వాహకులు విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.వీరికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు బుజ్జి బాబు,లావణ్య ని ఉపాధ్యాయురాలు స్వాతి ని అభినందించారు.అదేవిధంగా వీరు భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించి పాఠశాలకు గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో చొరబడ్డ వారిపై చర్యలు తీసుకోవాలి



ప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబర్ 17) సూర్యాపేట : జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోకి కాంగ్రెస్ నాయకులు చొరబడి భయానక వాతావరణం సృష్టించడం సరికాదని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, సూర్యాపేట మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్ అన్నారు.బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఎలాంటి అనుమతి లేకుండా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోకి రావడం సరికాదన్నారు. ప్రభుత్వ కార్యాలయంలో, క్యాంపు కార్యాలయాల్లో ఎవరి ఫోటోలు ఉండాలో ప్రభుత్వ అధికారులు చూసుకుంటారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఏదైనా చెప్పాలనుకుంటే జిల్లా కలెక్టర్ కు గాని ఆర్అండ్ బి అధికారులకు గానీ ఫిర్యాదు చేయాలన్నారు.అంతేగానీ గుంపుతో నినాదాలు చేసుకుంటూ భయానక వాతావరణం సృష్టించడం సరికాదని అన్నారు.ఈ విషయమై పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని,అనుమతి లేకుండా క్యాంపు కార్యాలయంలో చొరబడ్డ వారిని గుర్తించి పోలీసులు తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నట్లు తెలిపారు.రైతులు తీవ్రంగా ఎదుర్కొంటున్న యూరియా ఇబ్బందులను పరిష్కరించడంలో చొరవ చూపితే బాగుండేదని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నెమ్మాది బిక్షం, మాజీ జడ్పిటిసి జీడి బిక్షం, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఆకుల లవకుశ,ముదిరెడ్డి అనిల్ రెడ్డి, మురళీ తదితరులు పాల్గొన్నారు.

## స్వస్థ నారిశక్తి కుటుంబ అభియాన్ ప్రారంభించిన కార్పొరేటర్,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకుశోర్ రామచంద్రపురం సెప్టెంబర్ 17,





ఈరోజు రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ వద్ద ఉన్న మండల్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వస్థ నారీ శక్తివంత కుటుంబ అభియాన్ అనే నినాదంతో ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబం కార్యక్రాన్ని ఈరోజు స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ హాస్పిటల్ డాక్టర్ కల్పన మరియు వారి సిబ్బందితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈనెల 17-9-2025 నుంచి 2-10-2025,వరకు మహిళలకు ఉచితంగా వైద్య ఆరోగ్య సేవలు అందించడం,ఆరోగ్యకరమైన జీవనశైలి నిర్వహణ,ఆరోగ్య సేవలు సులభంగా అందేలా చూడడం,అలాగే ఆరోగ్య మహిళా,శక్తివంతమైన కుటుంబం,ఇదే వికసిత ఆధారం అని తెలిపారు.మహిళల ఆరోగ్య సంరక్షణ,గర్భిణీ స్త్రీలు,బాలింతలు యువతులలో రోగ నిర్ధారణ,పోషకాహార లోపం నివారణ,అనీమియా తగ్గింపు,శానిటేషన్, మెన్స్టువల్ హైజీన్ పై అవగాహన,ఆరోగ్య సేవలకు అందుబాటు పెంపు,మహిళ ఆరోగ్యమే కుటుంబ బలం ఆరోగ్యవంతమైన తల్లి,ఆరోగ్యవంతమైన పిల్లలు కుటుంబం,సమాజం శక్తివంతం కావడమే లక్ష్యం.



## చేపల విక్రయం వాహనం ప్రారంభం

కామారెడ్డి. ప్రజాగొంతుక న్యూస్. ప్రతినిధి. కరుణాకర్

బుధవారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ సంచార చేపల విక్రయ వాహనాన్ని ప్రారంభించడం జరిగినది. కామారెడ్డి జిల్లాలో రెండు వాహనాలు మంజూరు కాగా దోమకొండ మండలం అంబారిపేట గ్రామానికి చెందిన శ్రీమతి రంగోల్ స్వప్న మరియు నిజాంసాగర్ మండలం కు చెందిన శ్రీమతి ఇర్వానా బేగం వారికి పది లక్షల విలువగల రెండు వాహనాలు మంజూరు కాగా అందులో రూపాయలు ఆరు లక్షల సబ్సిడీ వర్తిస్తుంది ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సాంగ్వాన్ సమాట్లాడుతూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అధిక ఆదాయాన్ని పొందాలని మంచి రుచికరమైన చేపల వంటకాలను ప్రజలకు అందించాలని సూచించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీ ఎం సురేందర్, అడిషనల్ డి ఆర్ డి ఓ శ్రీమతి విజయలక్ష్మి, డిపిఎమ్స్ రాజయ్య, సురేష్, జిల్లా సమైక్య అధ్యక్షులు శ్రీమతి పుష్పరాని, మండల సమైక్య అధ్యక్షులు భూలక్ష్మి గ, అంబర్పేట్ వివో అధ్యక్షులు కార్యదర్శి సంఘం సభ్యులు మరియు సిసి లు శ్రీనివాస్, సత్యం ఫిషరీస్ శాఖ శ్రీమతి శ్వేత పాల్గొనడం జరిగినది



## ఎంపీడీవోకార్యాలయంవద్దఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:17:: మద్దూరు న్యూస్::

సెప్టెంబర్ 17 ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా, మద్దూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద, బుధవారం నాడు ఎం.పీ.డీ.వో ఎస్ రామ్మోహన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశానికి స్వతంత్రం వచ్చిన తరువాత తెలంగాణ కోసం పోరాడి సెప్టెంబర్ 17న ప్రజాపాలనలోకి వచ్చిన దినమని, తెలంగాణ ప్రజలకు ఎంతో ముఖ్యమైన రోజుగా తెలియజేశారు. తెలంగాణ కోసం పోరాడిన మహనీయుల త్యాగ ఫలితమే మనం స్వేచ్ఛా వాయువును పీలుస్తున్న కారణమని, వారి పోరాటం భావితరాలకు ఆదర్శంగా నిలవాలని, నేడు యువత రాష్ట్ర ప్రజలు వారిని ఆదర్శంగా తీసుకుని తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూసమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి...

అధికారులను ఆదేశించిన రాష్ట్ర రెవెన్యూ సెక్రెటరీ లోకేష్ కుమార్లి
ప్రజా గొంతుక (మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 17)



బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో హైదరాబాదు నుండి రాష్ట్ర రెవెన్యూ సెక్రెటరీ లోకేష్ కుమార్ సాదా బైనామా పరిష్కారం, భూభారతి పెండింగ్ దరఖాస్తులు, ప్రభుత్వ భూముల పై అదనపు కలెక్టర్ బెన్ షా లోమ్, రెవెన్యూ అధికారులతో సమీక్షించారు.సాదా బైనామ కు సంబంధించి భూములు కొన్న వారికి, అమ్మిన వారికి నోటీస్ లు ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి సాదా బైనామ రెగ్యులరైజ్ చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ... సాదా బై నామ లలో దరఖాస్తులు రాబోయే రోజుల్లో పూర్తి చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేశామని నివేదించారు. తదనుగుణంగా అధికారులకు అదేశాలిచ్చామని తెలిపారు.రానున్న రోజుల్లో ప్రతి పట్టేదారునికి భూ ఆధార్ ఇచ్చే విధంగా చర్యలు చేపట్ట బోతున్నామని తెలియజేసారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ ఏవో యూనస్ఏడి సర్వే ల్యాండ్ శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.




## పిల్లలకుమెరుగైనఆహారపు అలవాట్ల కోసం

గ్రామీణప్రాంతంలోపండేదాన్యం ఉత్పత్తులపై అవగాహన కార్యక్రమం.ఐ సి డి ఎస్ సిడిపిఓ సుజాత. ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా.

జోగులాంబగద్వాలజిల్లామానవపాడుఐసిడిఎస్,కార్యాలయంనందుపోషణమాసంసందర్భంగా సెప్టెంబర్ 17.2025 నుండిఅక్టోబర్16.2025 వరకుపోషణ్,అభియాన్,కార్యక్రమంలోభాగంగా "ఒకల్ ఫర్ లోకల్" అనేనినాదంతోబుధవారంఈకార్యక్రమాన్నిప్రారంభించడం జరిగిందని మానవపాడు ఐసిడిఎస్ సిడిపిఓసుజాతతెలియజేశారు.ఈ సందర్భంగా సిడిపిఓ సుజాతమీడియాతోమాట్లాడుతూపిల్లలకుమెరుగైన ఆహారపు అలవాట్ల కలిగించేందుకు గ్రామీణ ప్రాంతంలోపండేదాన్యం ఉత్పతులపై,అవగాహనకల్పించడంకోసంస్థానికంగాలభించేకొర్రలు,రాగులు,సజ్జలు,సామలవంటిధాన్యాలపైఅవగాహనసదస్సును, నిర్వ హించినట్టు సిడిపివో తెలిపారు.అలాగేఈనినాదంద్వారాపిల్లలకుఆరోగ్యకరమైనఆహారపుఅలవాట్లను కలిగించే విధంగా తల్లి తండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడంజరిగిందనిసిడిపిఓ తెలిపారు.ఈ కార్యక్రమంలోఎంపీడీవో రాఘవతహసిల్దార్,మెడికల్ఆఫీసర్అంగన్వాడికార్యకర్తలు,సూపర్వైజర్స్,పిల్లలతల్లిదండ్రులుతదితరులుపాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్ర విమోచన దినోత్సవం

శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 17 (ప్రజాగొంతుక) : తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవ సందర్భంగా రాష్ట్ర పార్టీ సూచన మేరకు నియోజవర్గంలో కొండాపూర్ డివిజన్ అంజయ్య నగర్, బంజారా బస్తీలలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పెరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు శేరిలింగంపల్లి బీజేపీ పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ..1948 సెప్టెంబర్ 16 వరకూ నిజాంల పాలనలో ఉన్న హైదరాబాద్ సంస్థానం.. సెప్టెంబర్ 17న భారత సమాఖ్యలో విలీనమైంది. నాటి నుంచి ప్రతి ఏడాది ఈరోజును రాష్ట్ర విమోచన దినోత్సవంగా జరుపుకుంటున్నాం. దేశానికి స్వాతంత్ర్యం 1947 ఆగస్టు 15న వచ్చినా.. హైదరాబాద్ సంస్థానంలో మాత్రం నిజాం ఉస్మాన్ అలీ ఖాన్ పాలన మరో 13 నెలలు కొనసాగింది. వారి పాలనలో హైదరాబాద్ సంస్థానం బానిసత్వంలో మగ్గిపోయింది. సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ నేతృత్వంలో అప్పటి భారత ప్రభుత్వం ఆపరేషన్ పోలో ప్రకటించింది. 1948 సెప్టెంబర్ 13న ఇండియన్ ఆర్మీ హైదరాబాద్ లోకి ప్రవేశించగా.. నాలుగురోజుల్లో నిజాం వారికి లొంగిపోయాడు. 17న అతని లొంగుబాటుపై అధికారిక ప్రకటన రావడంతో హైదరాబాద్ భారత్ లో విలీనమైంది. ఈ పోరాటంలో ఎంతోమంది తెలంగాణ ప్రజలు ప్రాణ త్యాగం చేయగా.. రావి నారాయణరెడ్డి, మల్లు స్వరాజ్యం, చంద్రరాజేశ్వరరావు, షోయాబుల్లాఖాన్ వంటి నాయకులు కీలక పాత్ర పోషించారు. .ఈ కార్యక్రమంలో అశోక్ కురుమ, రాధాకృష్ణ యాదవ్, అరవింద్, ఆంజనేయులు సాగర్, మహేష్ యాదవ్, పద్మ, సరోజ రెడ్డి మేరీ, రవి నాయక్, సంజీవ్, సురేష్ యాదవ్, ఆత్మరావ్, పవన్, తదితరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం18 సెప్టెంబర్ 2025




వెంకటాపురం సెప్టెంబర్ 17 ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ :

ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో టాస్ అండ్ ఉల్లాస్ జిల్లా కోఆర్డినేటర్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ పీర్ల కృష్ణ బాబు గారు, వాజేడు వెంకటాపురం ఏజెన్సీ మండలాల నుండి మొదటిసారిగా జిల్లా స్థాయిలో విద్యాశాఖలో పదవి తీసుకోవడం శుభ పరిణామం. విద్యా శాఖలో ఎంతో మంది సీనియర్ ఉపాధ్యాయులు పోటీపడినప్పటికీ, శ్రీ పీర్ల కృష్ణ బాబు గారిని ఈ పదవి వరించడం మన ప్రాంతానికి గర్వకారణం. ఆయన ఉపాధ్యాయ రంగం లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి పిల్లలకి అర్థమయ్యే విధంగా చెప్పి వారి అభివృద్ధిని కోరుకునే వ్యక్తి అలాంటి వ్యక్తికి ఈ పదవి రావడం గర్వకారణం.

## విశ్వకర్మ వేదిక ఆధ్వర్యంలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా








భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో విశ్వకర్మ వేదిక భద్రాచలం కమిటీ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలవేసి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించి అనంతరం విశ్వకర్మ జెండాను తామరపల్లి చక్రపాణి చారి ఆవిష్కరించారు. అనంతరం మహాదేవ సత్యనారాయణ చారి విజ్జగిరి రామాచారి. తదితరులు మాట్లాడుతూ సృష్టికి మూలం విశ్వకర్మ అని అన్నారు.. విశ్వకర్మ వారి ఐదుగురు కుమారులు ఐదువృత్తులుగా ఉండి సృష్టి నిర్మాణానికి మానవ మనుగడకు కావలసినటువంటి సంపను సృష్టించిన భగవంతుడు విశ్వకర్మ అని అన్నారు.. శ్రీ భగవాన్ విరాట్ విశ్వకర్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలోమహి సాక్షి రామాచారి. ఆకోజు.సునీల్ కుమార్. చలపాక మధు. అనసూరి చలపతిరావు. మొబగాపు ఆనంద్.వీరండి బ్రహ్మచారి. తాతోలు దుర్గా చారి.పూసాల శ్రీనివాస్ చారి . దురిశెట్టి రామాచారి.రావులోజు రాజేశ్వర చారి.పొన్నాడ బ్రహ్మచారి. గాళ్ళ బ్రహ్మచారి.ఆకోజు పృథ్వి.బొల్లోజు జగన్మోహనాచారి.మొబగాపు నవీన్. ఈశ్వర్.తిప్పర్తి అనిల్ చారి. పరంకుశం వినోద్ చారి.ఆలేటి మహేష్ చారి. పగడ సురేష్ చారి.కోటోజు రమేష్ చారి.కోకిరాల రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్బంగా రక్తదాన శిబిరం

శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 17 (ప్రజాగొంతుక) :

ప్రధాని నరేంద్ర మోడీ 75 వ పుట్టిన రోజు సందర్భంగా లిఅఖిల్ భారతీయ తేరాపంత్ యువక్ పరిషత్ శాఖ, వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత రక్తదాన శిబిర కార్యక్రమంలో రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని అగ్రపథాన నిలిపిన భారత ప్రధాన నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత రక్తదాన శిబిరానికి మంచి స్పందన లభించిందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మునుముందు ఎన్నో చేపట్టాలని నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్, అభిషేక్, సుమన్, ఆదేశ్, అభిషేక్, విశాల్, సుభాష్, విమల్, రాహుల్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి నాయకుల తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి / ఆత్మకూర్ సెప్టెంబర్ 17 :

హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలో బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పుగళ్ల శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న భారతదేశంలో స్వాతంత్రం వచ్చినప్పటినుండి హైదరాబాద్ సంస్థానంగా ఉన్న తెలంగాణ ప్రాంతాన్ని నిజానికి ప్రాధాన్లు వదిలి వెళ్ళలేదు దోపిడీ అరాచకాలనుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ నిర్వహించినటువంటి ఆపరేషన్ పోలో ద్వారా నిజాం రజాకార్లు తలకి హైదరాబాద్ సంస్థానంగా ఉన్నటువంటి తెలంగాణ ప్రాంతాన్ని 1948 సెప్టెంబర్ 17న విముక్తి చేయడం జరిగిందని అన్నారు అప్పటినుండి సాయిధర్ తెలంగాణ రైతాంగ పోరాట అమరులను స్మరించుకుంటూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహిస్తుందని తెలిపారు అనంతరం భారత ప్రధానమంత్రి జన్మదిన వేడుకలు గుడేపాఢ్ సెంటర్లో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు, జిల్లా కన్వీనర్ ఎదులాపురం శ్రవణ్ కుమార్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి, కిషన్ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు సదానందం, బిజెపి నాయకులు బయ్య పైడి, బీజేవైఎం అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు వేములపల్లి శ్రీలత, సీనియర్ నాయకులు సదానందం, గొల్లపల్లి రాజు, బయ్యరాజు, పీసాల సాంబయ్య, జక్కుల మహేందర్ ,రాచర్ల నరేష్ , బూత్ అధ్యక్షులు మాచర్ల స్వామి, బయ్య శ్రీనివాస్, కుక్కల కుమారస్వామి ,పిట్టల స్వామి ,పూల యాదగిరి, దశరథం ,రామనాథం, గోనె రాజు, యుగేందర్ ,దినేష్, శ్రీనివాస్, కందికొండ ప్రవీణ్, నందాకట్ల దిలీప్ ,కుక్కల సదయ్య ,గుండెబోయిన రఘుపతి, శంకరాల రామారావు, వరికెల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవం,

ప్రజా గొంతుక న్యూస్, చిన్నంబవి, సెప్టెంబర్ 17:%-





% భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు.చిన్నంబావి మండల కేంద్రంలో బుధవారం బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బొగ్గ కురుమయ్య ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం, భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాల్మీకి చౌరస్తా వద్ద మండల బీజేపీ కార్యాలయంలో రాష్ట్ర బీజేపీ నాయకులు, నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ సెక్రటరీ, మండల నాయకులు కలిసి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ%- %"తెలంగాణ విమోచనలో సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి కృషి అపారమైందని, ఆయన ఉక్కు సంకల్పం మరియు భారత సైనికుల ధైర్య సాహసాల వల్లే నిజాం నిరంకుశ పాలనకు ముగింపు లభించిందని" అన్నారు. రాష్ట్ర బిజెపి నాయకుడు కురువ చిన్న మల్లయ్య మాట్లాడుతూ "సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలు నిరంకుశ నిజాం పాలన నుండి విముక్తి పొంది స్వేచ్ఛా వాయువులు పీల్చారు. రజాకర్ల రాక్షస కరాల కృత్యాలకు చరమగీతం పాడిన రోజు ఇదే" అని పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య, ధారాసింగ్, జిల్లా జనరల్ సెక్రటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి, మండల అధ్యక్షులు బొగ్గ కురుమయ్య, మాట్లాడుతూ "సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో స్వాతంత్ర్యానికి ప్రతీక, నిరంకుశ నిజాం పాలనకు చరమగీతం పాడిన రోజు, రజాకర్ల రాక్షస పాలనకు ముగింపు పలికిన రోజు" అని గుర్తుచేశారు. ఈ సందర్భంగా అమరవీరులను స్మరించుకుంటూ ప్రజలందరికీ తెలంగాణ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు మరియు వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 17 (ప్రజాగొంతుక) :



శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో "తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం" ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కమీషనర్ హేమంత్ బోడ?రే జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి ప్రజాపాలన దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్,సర్కిల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

ప్రజా గొంతుక (మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 17)





ముఖ్య అతిధి గా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర కార్మిక ఉపాధి శిక్షణ మరియు కర్మాగారాల గనుల మరియు భూగర్భ శాఖామాత్యులు, మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి స్వాగతం పలికిన కలెక్టర్ రాహుల్ రాజ్ , అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు జాతీయ పతకాన్ని ఆవిష్కరించి అమరవీరుల స్తూపనికి నివాళులు ఉర్రూతలూగించిన తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల కళా ప్రదర్శన తెలంగాణ లో అందరూ సుఖ సంతోషాలతో ఉండేలా ప్రజా పాలన అందిస్తున్నాం మంత్రిబుధవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా కలెక్టరెట్ లో వేడుకలు ఘనంగా జరిగాయి ఈ వేడుకలకు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు శ్రీ వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిధిగా విచ్చేయగా.., జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అదనపు కలెక్టర్ నగేష్ , పూలబొకే ను అందించి ఘన స్వాగతం పలికిన అనంతరం...... పోలీస్ అధికారుల నుండి ముఖ్య అతిధి గౌరవ వందనం స్వీకరించారు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి జాతీయ జెండా ను ఆవిష్కరించిన పిమ్మట .... ముఖ్య అతిధి తో పాటు మెదక్ నియోజకవర్గం శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాసరావు,అదనపు కలెక్టర్ నగేష్,గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, ఆర్డివో రమాదేవి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, ఇతర జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి అమర వీరుల స్తూపనికి నివాళులు అర్పించారు

## కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

కామారెడ్డి ప్రజాగొంతుక. న్యూస్. ప్రతినిధి కరుణాకర్
పత్రికా ప్రకటన కామారెడ్డి 17 సెప్టెంబర్ 2025.



తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకావిష్కరణ గావించిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిజాం సంస్థానంలో తెలంగాణ ప్రజలు నిజాం ప్రభువులు, దొరలు, దేశ్ముకుల దోపిడీకి, దౌర్జన్యానికి గురై ఎలాంటి స్వాతంత్రం, మానవహక్కులు లేకుండా వెట్టి చాకిరి చేస్తూ జీవించేవారు. అలాంటివారు సంఘటితమై సాయుధ పోరాటం చేసి భారతదేశ ప్రభుత్వ దృష్టిని ఆకర్షించడం ద్వారా భారత ప్రభుత్వం స్పందించి పోలీస్ చర్య తీసుకోవడం ద్వారా నిజాం రాచరిక పాలన నుండి తెలంగాణ ప్రజలకు విముక్తి కల్పించారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక కార్యక్రమాల చేపట్టిందని ఈ కార్యక్రమాలను జిల్లాలో ప్రజా ప్రతినిధులు ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా చేపట్టామని అన్నారు. ఇటీవల జిల్లాలో సంభవించిన భారీ వర్షాల నుండి జిల్లా ప్రజలను రక్షించడంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా కృషి చేసిన వారందరి సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో చందర్ నాయక్, జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణ రావు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మరియు స్థానిక నాయకులతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప మరియు మాజీ కౌన్సిలర్లు మరియు మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

# నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి

సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు సలిగంటి శ్రీనివాస్ ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 17 /కొత్తగూడెం :




నాటి దొరలు, దేశముఖ్ లు, రజాకారుల మూకలను తరిమికొట్టి తెలంగాణకు విముక్తి కలిగించి విలీనానికి కారణమైంది కమ్యూనిస్టులేనని, అదే స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న నేటి పాలకులకు బుద్ధి చూపేందుకు ప్రజాఉద్యమాలు నిర్మించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు సలిగంటి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో బుధవారం 'శేషగిరిభవన్'లో తెలంగాణ సాయుధ రైతాంగా పోరాట వారోత్సవాల ముగింపు సభ, విలీన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సిపిఐ సీనియర్ నాయకులు దమ్మాలపాటి శేషయ్య జాతీయ జెండాను ఎగురవేశారు, అనంతరం అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం జరిగిన సదస్సులో నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో భారత కమ్యూనిస్టు పార్టీ పాత్ర ఎంతో ఉందని, భూమి కోసం, భుక్తి కోసం, అణగారిన వర్గాల కోసం ముఖ్యంగా రైతుల సమస్యల గురించి, రజాకారుల రాజకీయ పాలనను అంత మొందించడంలో సిపిఐ పాత్ర ఎంతో ఉందన్నారు. 1947 సెప్టెంబర్ 11న అమరవీరులు రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మఖ్దూం మోహియుద్దీన్ పిలుపుతో మహోద్యమం కొనసాగిందని, వారి నాయకత్వంలో సాగిన సాయుధ పోరాటం వందల ఏండ్ల చరిత్ర ఉన్న నిజాం రాజును గద్దె దింపిందని, నిజాం స్వాదీనంలో ఉన్న తెలంగాణా భూభాగాన్ని భారతదేశంలో అంతర్భాగం చేసిందన్నారు. అదే ప్రమాద కర పరిస్థితులు ప్రస్తుతం దేశంలో,రాష్ట్రంలో నెలకొన్నాయన్నారు. నాడు జరిగిన విరోచిత పోరాటం, అమరుల త్యాగాలను ఆదర్శంగా తీసుకొని ప్రజావ్యతిరేక పాలకులపై తిరగబడాల్సిన భాధ్యత తెలంగాణ ప్రజలపై ఉందని పిలుపునిచ్చారు. సీపీఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య అధ్యక్షతన జరిగిన సదస్సులో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య, వాసిరెడ్డి మురళి, జి వీరాస్వామి, కందుల భాస్కర్, మువ్వా వెంకటేశ్వర్ రావు, ఎస్ కె ఫేహీం సదస్సులో మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు గెద్దాడు నగేష్, దీటి లక్ష్మీపతి, గుగులోత్ రాంచందర్, భూక్యా శ్రీనివాస్, మునిగడప వెంకటేశ్వర్లు, కె రత్నకుమారి, ఎం ధనలక్ష్మి, నేరెళ్ల రమేష్, మునిగడప పద్మ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ప్రహర్షా దేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం

పేద కుటుంబలకు నిత్యవసర సరుకుల పంపిణీ.బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య. నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ సెక్రటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి. చిన్నంబావి మండల అధ్యక్షులు బొగ్గు కుర్మయ్య. చిన్నంబావి మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు కత్తి జానీ ప్రజా గొంతుక న్యూస్, చిన్నంబవి, సెప్టెంబర్ 17:%–




%ప్రధాన మంత్రి 75వ జన్మదిన వేడుకల సందర్భంగా శ్రీ ప్రహర్షా దేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సేవా కార్యక్రమానికి ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర బిజెపి నాయకులు కురువ చిన్న మల్లయ్య దంపతులు ఆధ్వర్యం వహించారు. వెల్లటూరు గ్రామంలో నివసిస్తున్న దాదాపు 100 పేద కుటుంబాలకు తొమ్మిది రకాల నిత్యావసర వస్తువులు ఉచితంగా పంపిణీ చేశారు. మండలంలోని 17 గ్రామ పంచాయతీల లో నిరుపేద కుటుంబాలకు కూడా ట్రస్ట్ ద్వారా పంపిణీ చేస్తామని అన్నారు. సాధారణంగా కూలి పనుల ద్వారా జీవనం సాగించే కుటుంబాలు, ఇటీవల వర్షాల కారణంగా పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఈ సహాయం వారికి ఎంతో ఉపయుక్తమైంది. ఈ సందర్భంగా రాష్ట్ర బిజెపి నాయకులు కురువ చిన్న మల్లయ్య మాట్లాడుతూ "సాధారణ రోజుల్లోనే రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితి ఉన్న పేద కుటుంబాలు, ఇటీవలి భారీ వర్షాల కారణంగా మరింత ఇబ్బందులు పడుతున్నారు. అటువంటి కుటుంబాలకు అండగా నిలవడం మా సామాజిక బాధ్యతగా భావిస్తున్నాం. పేద ప్రజలు ఆకలితో ఉండకూడదన్న ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టాం. కొందరికైనా కొంతైనా చేయగలిగితే అది నిజమైన సేవగా భావిస్తాం" అని తెలిపారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య గారు చేస్తున్న సేవలు, శ్రీ ప్రహర్ష చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు నిరుపేదలకు ఆపన్న హస్తంగా నిలుస్తున్నాయని ఇలాంటి ముందు ముందు ఎన్నో చేయాలని గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతామని ట్రస్ట్ చైర్మన్ కురువ చిన్న మల్లయ్య హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల అధ్యక్షుడు, సీనియర్ నాయకులు వివిధ గ్రామాల కార్యకర్తలు మరియు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కి మహిళా నాయకురాలు మౌనిక యాదవ్ రాజీనామా



ప్రజాగొంతుక ప్రతినిధి/జనగామ:కాంగ్రెస్ పార్టీకి తన రాజీనామాను సమర్పిస్తున్నట్లు యువ మహిళా నాయకురాలు చెరుకూరి మౌనిక యాదవ్ తెలిపారు.ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి నేటి వరకు తెలంగాణ గడ్డమీద భూమి కోసం,భుక్తి, విముక్తి,రాష్ట్ర సాధన కోసంఎన్నో ఉద్యమాలు పురుడు పోసుకున్నాయి.వచ్చిన ప్రతి ఉద్యమం ఈ గడ్డమీద విరజిల్లడంలో మెజార్టీ జనాభా కలిగిన బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ ప్రజలదే ముఖ్య పాత్ర.అయినప్పటికీ మన జాతుల జీవన ప్రమాణాలు ఇప్పటికీ మెరుగుపడలేదు.దానికి ఎన్నో కారణాలు ఉన్నప్పటికీ అతి ప్రాముఖ్యమైన విషయం రాజకీయంగా మన బిడ్డలకు అవకాశాలు దక్కకపోవడం, అందుకు నిదర్శనం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కావచ్చు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత కావచ్చు ఇప్పటివరకు ఒక్క బీసీ ముఖ్యమంత్రి కూడా కాకపోవడమే.ఇప్పటివరకు రాజకీయంగా ముందున్న వర్గాల వాళ్లే అన్ని రంగాలలో ముందున్నారు.మనం ఇంకెన్ని సంవత్సరాలు ఈ పార్టీలకు ఊడిగం చేసిన మన బతుకులు ఇట్లానే ఉంటాయని గమనించి,తెలంగాణ ప్రజల ప్రశ్నించే గొంతుక గౌరవనీయులు తీన్మార్ మల్లన్న మెజారిటీ ప్రజలైన మన బీసీ వర్గాలకు అధికారం దక్కాలి అనే సదుద్దేశంతో మన జాతుల మనుగడ కోసం,అధికారం,ఆత్మ గౌరవం,వాటా అనే సరికొత్త నినాదంతో తెలంగాణ రాజ్యాధికార పార్టీని (%ఒ్రా%) స్థాపించడం జరిగింది.పార్టీ స్థాపించిన శుభ సందర్భంలో తీన్మార్ మల్లన్న నాయకత్వాన్ని బలంగా నమ్ముతూ,తెలంగాణ రాజ్యాధికార పార్టీతో మన బడుగు బలహీన ప్రజలందరికీ ఆత్మగౌరవం అధికారం వాటా అందరికీ దక్కుతాయని కాంక్షిస్తూ,రాజ్యాధికారాన్ని సాధించే దిశలో మల్లన్న అడుగుజాడల్లో నడిచి మన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం నా వంతు కృషి చేయడానికి తాజ్ కృష్ణ హోటల్ వేదికగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ లో బుధవారం చేరడం జరిగిందన్నారు.బీసీ బిడ్డగా తను కోరుకునేది ఒక్కటే అని,మన కోసం మన పార్టీ ఆవిర్భవించింది.పార్టీకి ప్రతి ఒక్కరు అండగా నిలిచి రాజ్యాధికార సాధన దిశలో భాగస్వాములు కాగలరని కోరుకుంటున్నా అన్నారు.

# భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ 75 వ జన్మదిన వేడుకలలు

ప్రజా గొంతుక న్యూస్, చిన్నంబవి,సెప్టెంబర్ 17:%–



%కొల్లాపూర్ నియోజక వర్గ ఇన్చాకొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి 75 వ జన్మదినాన్ని పురస్కరించుకొని బీజేవైఎం ఆధ్వర్యంలో కొల్లాపూర్ బిజెపి పార్టీ కార్యాలయంలో శ్రీ ఎల్లేని సుధాకర్ రావు గారి అధ్యక్షతన మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగినది. రక్తదాన కార్యక్రమంలో స్వచ్ఛందంగా నరేంద్ర మోడీ గారి జన్మదినం సందర్భంగా రక్తదానం చేసిన వారు, చిన్నంబావి బిజెపి పార్టీ అధ్యక్షులు బొగ్గు కురుమయ్య, రాష్ట్ర నాయకులు ధారాసింగ్, తగరం ఉగ్ర నరసింహ, పూసలపాటి నాగమద్దిలేటి, రక్తదానం చేశారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు దారాసింగ్ గారు హాజరైనారు. ఈ యొక్క కార్యక్రమంలో నాగర్ కర్నూల్ బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి జగ్గారి శ్రీధర్ రెడ్డి, సీనియర్ నాయకులు చిన్న మల్లయ్య, మండల ఉపాధ్యక్షులు గణేష్ రెడ్డి, కావలి గోపాల్ నాయుడు, మేకల చెన్నయ్య, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు కత్తి జానీ, నంది శేఖర్ రెడ్డి, సాయి రెడ్డి, తగరం నరసింహ, డి ఎన్ రాము, హరికాంత్, వెంకటస్వామి, తగరం నాగరాజ్, తగరం వకీల్ బాలకృష్ణయ్య, సాయి ప్రణీత్ గౌడ్, తగరం మద్దిలేటి, పూసలపాటి నాగమద్దిలేటి, విజయ్, విజయ్ కుమార్, నాగరాజు, విష్ణు, స్వాములు, భాస్కర్ శెట్టి, బాలయ్య, సంపత్, ఆంజనేయులు, మద్దిలేటి, తదితరులు పాల్గొని తెలంగాణ విమోచన దినోత్సవం మరియు నరేంద్ర మోడీ గారి జన్మదిన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరిగింది.



# అమరవీరుల త్యాగాలను స్మరించుకుందాం

ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకలు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల వరలక్ష్మి.

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం బండవేలికిచర్ల ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బాల వరలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకలు నిర్వహించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరంకుశ నిజాం పాలనకు తలవంచిన రోజు,రాక్షస రజాకర్ల పైశాచిక కరాల కృత్యాలకు చరమగీతం పాడిన రోజని అన్నారు.నిరంకుశ పాలన నుండి తెలంగాణ ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చిన రోజు.సర్దార్ వల్లభభాయి పటేల్ ఉక్కు సంకల్పం,భారత మిలటరీ ధైర్య సాహసాలు,తెలంగాణ ప్రజల పోరాటాలు,ఎందరో వీరుల అహుతులు ఈ సమస్తం కలిసి తెలంగాణ విమోచన సాధించిన చారిత్రక ఘట్టం సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవం అన్నారు.ఈ రోజు తెలంగాణ గర్వదినం మాత్రమే కాకుండా,స్వేచ్ఛా సమాజం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకునే పవిత్రమైన రోజని కొనియాడారు.తర్వాత జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సైబరాబాద్ కమీషనరేట్ లో ఘనంగా ప్రజా పాలన

# దినోత్సవ వేడుకలు




శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 17 (ప్రజాగొంతుక) : ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో బుధవారం ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ అవినాష్ మహంతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముందుగా సీపీ అవినాష్ మహంతి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన అధికారులకు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ ప్రజాపాలన దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.గజరావు భూపాల్, ఐపీఎస్, జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్), డీసీపీలు, ఏడీసీపీలు, ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం18 సెప్టెంబర్ 2025




## మోడీ పుట్టినరోజు సందర్భంగా పండ్లు పంపిణీ

ప్రజాగొంతుక న్యూస్/లింఘాల ఘనపురం:తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు కొండబోయిన సంపత్ యాదవ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది.అదేవిధంగా ప్రియతమ నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ హాస్పిటల్ మరియు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అరటి పండ్లు పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చౌదరిపల్లి సతీష్,కేమిడి నాగరాజు,ప్రధాన కార్యదర్శి సందీప్,జుట్టు యాకుబ్,కేమిడి సందీప్,నాగరాజు,మల్లేష్, సాయికుమార్,కార్తీక్, మచ్చగిరి,ఆంజనేయులు, నవీన్,ప్రశాంత్,ఆకుల రవి, సురేందర్ రెడ్డి,వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాగొంతుక,చౌడాపూర్: పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరికల్ ఉపాధ్యాయులు జిహెచ్ఎం సర్వమంగళ,మల్లయ్య,శ్రీలక్ష్మి,పాండురంగయ్య చారి లను పాఠశాల సిబ్బంది సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సరస్వతి,శైలజ,సౌజన్య,వెంకటయ్య,రామకృష్ణ,అంజిలయ్య,రాజశేఖర్,శివ ప్రసాద్,రాజశేఖర్,ఇస్మాయిల్,శశిధర్,రత్నమాల,రేఖ,మనీషా, రమాదేవి పాల్గొన్నారు.



## బీర్ల ఐలయ్యను సన్మానించిన జంగిటి విద్యనాథ్

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జనగామ కు వచ్చిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువలతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజలకు సంక్షేమ పథకాల అమలు చేస్తూ ప్రజా పాలన చేస్తుందని, నిరుపేదలకు అందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి నాయకత్వంలో జనగామ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓదెల లో విశ్వకర్మ పూజ మహోత్సవం



ఓదెల మండల కేంద్రంలో సీతారామాలయంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారసులు సృష్టికర్తలు విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాల్వ శ్రీరాంపూర్ వేద పాఠశాల వ్యవస్థాపకులు, పాండవుల గుట్ట జగతి మహామునీశ్వర స్వాములు బసవత్తుల రాజమౌళి ఆచార్యులు హాజరై ప్రత్యేక పూజలు చేసినారు. విశ్వకర్మ భక్తులందరూ స్వామివారి ఆశీర్వచనం తీసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సృష్టిలో మొదటి ఇంజనీర్ విశ్వబ్రాహ్మణుడే అని అన్నారు మా వేద పాఠశాల ఆశ్రమం స్థాపించి 26 సంవత్సరాల కాలంలో 1600 మంది వేద బ్రాహ్మణులుగా తీర్చిదిద్దిము అని పేర్కొన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి గ్రామ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ విశ్వకర్మ భగవానుని దర్శించుకున్నారు. రాజమౌళి ఆచార్యులను మాజీ ఎంపిటిసి బోడకుంట లక్ష్మి చిన్న స్వామి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణులు, విశ్వకర్మ భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

### జాతీయ జెండాను ఆవిష్కరించిన కోడూరి మహాత్మాచారి ...



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ఎందరో మహనీయుల త్యాగఫలం రాచరికపు పాలన నుంచి విముక్తి పొంది భారత యూనియన్‌లో విలీనమైన తెలంగాణ సెప్టెంబర్ 17శుభదినం రోజున జరుపుకుంటున్న ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ బచ్చన్నపేట చౌరస్తా వద్ద జాతీయ జెండాను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా తెలంగాణ – కోటి రతనాల వీణ 1948 సెప్టెంబర్ 17న రాచరిక పాలన ముగిసి, తెలంగాణలో ప్రజాస్వామిక యుగానికి నాంది పలికిన ఆ మహత్తర దినోత్సవాన్ని స్మరించుకుంటూప్రజలే పాలకులు అన్న నమ్మకాన్ని నాటిన ఈ చారిత్రక రోజున తెలంగాణ ప్రజలందరికీ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు ప్రజాస్వామ్యంలో ప్రజలు కేంద్రబిందువు అని తెలియజేశారు. తెలంగాణ సాధించుకున్న తర్వాతస టిఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టి కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుందని, బంగారు తెలంగాణ అని చెబుతూ వాళ్ల ఇండ్లు మాత్రమే బంగారంతో నిండిపోయాయని పేద ప్రజలను కష్టాల పాలు చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు అందజేసి పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు ,సన్న బియ్యం , కొత్త రేషన్ కార్డులు, ఉచిత కరెంట్ బిల్లు, సబ్సిడీ గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇంకా అనేక పథకాలు అమలు చేసి నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలిచిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు టిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పి డిపాజిట్లు రాకుండా వారిని తరిమే రోజులు రానున్నాయని తెలియజేశారు. ఈ సందర్భంగా మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, జంగిటి విద్యనాథ్, బాలకిషన్, గుట్ట డైరెక్టర్స్రాత్రపు రామకృష్ణ,కూరాకుల రవి ,కృష్ణవేణి, బాలమణి, దాచేపల్లి రాజయ్య, నీల మల్లేష్, హరినాథ్, సుధాకర్, కర్ణాకర్, మల్లయ్య, లక్ష్మయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పోటీలకు .. క్రీడాకారుల ఎంపిక





ప్రజాగొంతుక (పాపన్నపేట,సెప్టెంబర్ 17)పాపన్నపేట జడ్పీ క్రీడా మైదానంలో మెదక్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికలు నిర్వహించారు. వీటిని పాపన్నపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ ప్రారంభించారు. ఈఎంపిక పోటీలకు జిల్లా నలుమూలల నుండి కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీల నుండి బాలికలను 12 మంది ,బాలురను 12 మందిని ఎంపిక చేశారు. వీరు ఈ నెల 25 నుండి నిజామాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఈపోటీలు కబడ్డీ అసోషియేషన్ కార్యదర్శి రమేష్,ఉపాధ్యక్షులు కుమార్, జాయింట్ సెక్రెటరీ శ్రీకాంత్,రాజాగౌడ్,శశికుమార్ రవి ,కోశాధికారి పి.రవి నిర్వహించారు.ఈపోటీల్లోవ్యాయామఉపాధ్యాయులుమధు,ఆంజనేయులు, శ్రీను,రేణుక,లాజర్,గీత,మీనా పాల్గొన్నారు .



## మృతి చెందిన ఆటోడ్రైవర్ కుటుంబానికి ఎమ్మెల్యే సహాయం...

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ,చిన్నరామన్ చర్ల గ్రామానికి చెందిన జేరిపోతుల నర్సింహులు ఆటో నడుపుకుంటూ జీవనం గడుపుతూ గత కొన్ని రోజుల క్రితం మృతి చెందగా ఈ విషయాన్ని మాజీ సర్పంచ్ యం.డి ఖలీలా బేగం అజామ్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి ఆ కుటుంబానికి సహాయంగా 5000 రూపాయలను ఆర్థిక సాయం గా అందించినారు. మా కుటుంబానికి ఆర్థిక సంబంధించిన ఎమ్మెల్యేకి, కృషి చేసిన మాజీ సర్పంచికి ప్రత్యేక ధన్యవాదాలు ఆ కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి కరుణాకర్ రెడ్డి,వంగ మల్లారెడ్డి, బుసుగంపల చంద్ర గౌడ్, దొమ్మాట సిద్ధులు,బెజగం మహేష్, గాదపాక ఎల్లయ్య ,కంత్రి పోశయ్య , లాజర్, గాదపాక నర్సయ్య , కొమ్మరాజుల కిష్టయ్య ,దొమ్మాట కరుణాకర్, గందమల్ల ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు

## బిజెపి నాయకుల తెలంగాణ విమోచన దినోత్సవం



ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట సెప్టెంబర్ 18 :హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద బిజెపి మండలాధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జాతీయ జెండా ఎగరవేయడం ఆవిష్కరించారు అనంతరం స్వాతంత్ర్య సమరయోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహానికి పుష్పమాలలు వేసి నివాళులు అర్పించారు.మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవం అనేది ప్రతి ఒక్క తెలుగు వ్యక్తికి గర్వకారణం. నిజాం పాలనలో బానిస సంకెళ్ళకు బందీ అయిన తెలంగాణ ప్రజలకు 1948 సెప్టెంబర్ 17వ తేదీ నాడు స్వేచ్ఛ లభించింది. సర్దార్ వల్లభభాయ్ పటేల్ ధైర్యసాహసాల ఫలితంగానే తెలంగాణా విముక్తి సాధ్యమైంది. . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి, మండల ప్రధాన కార్యదర్శులు భూతం తిరుపతి, మామిడి విజయ్, సీనియర్ నాయకులు, బూర ఈశ్వరయ్య, బాసని విద్యాసాగర్, గంగుల రమణారెడ్డి, గడ్డం రమేష్, ఉప్పు రాజు, మోత్కూరి సత్యనారాయణ, మంద సురేష్ యువ మోర్చా జిల్లా నాయకులు లడ్డు శివ, కొత్తపెల్లి శ్రీకాంత్,, మండల ఉపాధ్యక్షులు, పోల్ మహేందర్, కోమటి రాజశేఖర్, మండల కార్యదర్శి, మేకల సుమన్, జొన్నత్తుల జీవన్ రెడ్డి, మండల కోశాధికారి, కుక్కల మహేష్, భూత్ అధ్యక్షులు,బాసాని నవీన్, పున్నం సాంబయ్య, కోడెపాక సంజీవరావు, గొండ శ్రీను, కొంగరి సుధాకర్, ఎర్ర తిరుపతిరెడ్డి,శివకుమార్, బత్తుల రవి, నూటంకి మురళి తదితరులు పాల్గొన్నారు.